THE ANDHRA PATRIKA-MADRAS.

ఉత్తమశైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

అభివందనములు
అనంతపురం పార్లమెంటునియోజక వర్గపోటరుమహాశయులకు,
కాంగ్రెసు మహాసంస్థయందును నాయందును అనురాగమానములు జూపి నా ఎన్నికలప్రచారమున పాటుబడి నా విజయమునకుఁ దోడ్పడిన మిత్రులకు వియోజకవర్గమందలి ఓటరు మహాశయులకును నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు సావకాశముగా మిమ్ము సందర్శించి సమక్షమున మీకు వందనములర్పింతును
ఇట్లు విన్నవించు
అనంతపురం
25 1-52
పైడి లక్ష్మయ్య,
ఢిల్లీ ప్రజాపరిషత్సభ్యుఁడు

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 296 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 31-1-1952 వెల 1 అణా హాలీ 0-1-2.

వారంరోజులలో రాష్ట్రమంత్రివర్గం రాజీనామాఇవ్వనున్న సూచన

అధికారాన్ని గవర్నరే స్వీకరించవచ్చు

పాత అసెంబ్లీ సమావేశం కాదు: ప్రభుత్వ సన్నిహిత వర్గాల ఉపన్యాసం

మద్రాసు, జనవరి 30 ఇప్పటి మద్రాసు అసెంబ్లీ మళ్లీ సమావేశం గాకపోవచ్చుననీ, ఫిబ్రవరి 6, 7 తేదీలలో మద్రాసు మంత్రివర్గం రాజీనామా నివ్వవచ్చుననీ, గవర్నరు గారు పరిపాలనను కొత్త మంత్రివర్గం వచ్చేవరకూ స్వీకరించే సావకాశం ఉన్నదనీ మంత్రివర్గ సన్నిహిత వర్గాల వారు చెబుతున్నారు కొత్తమంత్రివర్గం వచ్చేవరకూ అయ్యే బడ్జెటును గవర్నరే ఆమోదించవచ్చుననీ, పంజాబువలె ఈ వ్యవహారం నడపవచ్చుననిగూడా వారు చెబుతున్నారు

గవర్నరుగారు అటుల తీసుకొనే ముందు భారత రిపబ్లిక్ అధ్యక్షులను సంప్రదించవలసి ఉంటుంది

ఈ వార్తలనుగూర్చి ఎన్నికల మంత్రి గోపాలరెడ్డిగారిని అడిగ్గా "కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎపుడు రాజీనామా ఇమ్మంటే అపుడు ఇస్తామన్నారు వారు యావద్భారతదృక్పథంలో నిర్ణయం చెయ్యగలరన్నారు

అసెంబ్లీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తారా అని ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారిని అడిగ్గా "వాస్తవంతి నియోజకవర్గంలోనే ఓడిపోయి నప్పుడు ప్రక్క నియోజకవర్గానికి వెళ్లి ఎందుకు పోటీ చెయ్యాలి" అన్నారు

ఢిల్లీ జిల్లా పప్పును పరిస్థితులు అన్ని కాంగ్రెసు అధ్యక్షులకు వివరించగలమని ముఖ్యమంత్రి అన్నారు ఆహార సమస్య విషయమై [illegible] వ్యవధి ఉండదన్నారు

విశ్వనాథంగారి ప్రకటన

మద్రాసు, జనవరి 30: "ఫిబ్రవరి 11 న రేడియోగాని, అవెంటనేగాని, గవర్నరుగారు కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యడానికి చర్య తీసుకోవడం అత్యంత అవసరమూ, తీసుకుంటానని ముందుగా ప్రకటించాలి" అని మద్రాసు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ నేటి విశ్వనాథంగారు తెలుపుతున్నారు

శ్రీ విశ్వనాథంగారు ఇల్లాఅన్నారు "అల్లా తెలియచేసినట్లయితే పార్టీలు ఎవరెవరు కలుసుకుంటారో, ఏకమవుతారో అదంతా చురుగ్గా తెలుతుంది ఎవరికి బలం ఉంటే వారు మంత్రివర్గం ఏర్పాటు చేస్తారు లేకపోతే ఎప్పుడో రెండు నెలల తర్వాత జరుగుతుంది [illegible] అలవతి బయలుదేరుతుంది అలవతి గాళ్ళ, పన్నుగడలు బయలుదేరుతాయి ఈ రాష్ట్రం సైకంగా దేశాని, ప్రజలకూ పనికిరాదు ఇంతేగాని గవర్నరుగారు మాత్రం భారత రాజ్యాంగం 356 నిబంధన క్రిందగాని, ఇతర నిబంధనక్రిందగాని పంజాబుప్రకారం తీసుకుంటామంటే అది పొరపాటు అవుతుంది ప్రజాధర్మానికి విరుద్ధం అవుతుంది అటువంటి పనులే ఎవ్వరూ ఆయనకు ఇవ్వరని విశ్వసిస్తున్నాను"

"అసెంబ్లీ సమావేశపరచిన ప్పుడు చర్చలు సాగించేటప్పటికి లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్మాణంగూడా పూర్తి అయి ఉండాలి అంతేగాని మంత్రివర్గం ఏర్పాటు అంతివరకు ఆగనక్కర్లేదు మంత్రివర్గం రాజ్యాంగ ఆర్టికల్ 164 (2) క్రింద అసెంబ్లీఎదలే ఉన్నదిగాని లెజిస్లేటివ్ కౌన్సిలు ఎలా ఏ కార్యశాలేదు అందుచేత అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమం 11 న రేడియో పూర్తి అవుతుందిగాబట్టి ఆ వెంటనే కొత్తమంత్రి వర్గాన్ని ఏర్పాటు చెయ్యడం ధర్మం, అని న్యాయ సమ్మతమనీ, కాకు తోస్తోంది"

"రాజ్యాంగం ప్రకారం, రాజ్యాంయొక్క ప్రభుత్వం నడవడాల కంటి వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడే గవర్నరుగారు 356 నిబంధనక్రింద ప్రభుత్వం తీసుకోవడం తీసుకోవచ్చు గాని మంత్రివర్గం లేదుగనుక ఏర్పాటు చెయ్యక, ఎలెక్షను కార్యక్రమం అలస్యంగా జరిపి జడపడటువంటి పరిస్థితులు ఏమియొక్క ఎలెక్షను ప్రోగ్రాంవల్ల పే ఏర్పాటైనప్పుడు అవే కారణంగా ప్రచ్ఛన్నంగా ప్రభుత్వం కైవసం చేసుకుందుకు యత్నించుటకు 856 నిబంధన పనికిరాదు"

మదరాసు, జనవరి 30 శ్రీ యస్ జి రంగాగారు ఈవారే మదరాసుకు విచ్చేసి, శ్రీ వి రామకృష్ణగారి ఇంట్లో బసచేస్తున్నారు

ట్రూమన్‌తో చర్చలపై చర్చిల్ ప్రకటన

కామన్సులో చేయనున్నట్లు బ్రిటిష్ ప్రధాని వివరణ

లండన్, జనవరి 29 అధ్యక్షుడు ట్రూమన్‌తో తాను జరిపిన సంప్రతింపుల గురించి, కామన్సు సభలో రేపు సూత్రంగా ఒక ప్రకటనచేసి అతిత్వాతి మళ్లీ మంగళవారంనాడు విదేశాంగవ్యవహారాల గురించి చర్చ జరిగేటప్పుడు సమగ్రమైన మరొక ప్రకటన చేయదలచానని ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ పార్లమెంటులో ఈ వేళ బల్లడించాడు మార్షల్ స్టాలిన్ అధ్యక్షుడు ట్రూమన్ చర్చిల్ ముగ్గురు సమావేశం కావాలని కార్మికపక్ష నాయకుడు హార్గన్ డాడ్స్ సూచించగా ఈ విషయమై క్రిందటి వివరంలోనే చేసిన ప్రకటనకే తాను మళ్లీ ఇప్పుడు పునరుద్ఘాటించ గోరుతున్నానని చర్చిల్ సమాధానం ఇచ్చాడు వివరంలో ఆయనచేసిన ప్రకటన సారాంశం ఇది —

"అంతర్జాతీయ సమస్యల గురించి రష్యాతో సంప్రతింపులు జరపడానికి యింకా ఒక నిర్దిష్టమైన పథకం అంటూ యేదీ తయారు చేయలేదు, పరిస్థితులు సుముఖంగా వున్నప్పుడు అట్టి సంప్రతింపులు జరపటం సాధ్యపడుతుంది."

సోవియెట్ రష్యాపై జాతీయచైనా ఆరోపణ

తీర్మానానికి రాజకీయసంఘ ఆమోదం

పారిస్, జనవరి 29 లోగడ జాతీయవాద చైనా ప్రభుత్వంతో జరుపుకున్న స్నేహ సంధి మరతులను పాటించి అమలు పరచినందుకు సోవియెట్ యూనియన్‌ను ఖండిస్తూ జాతీయవాద చైనా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘం ఈ రోజున ఆమోదించింది

ఆ తీర్మానంలో ఇంకా ఇలా ఉన్నది - "జపాన్ లొంగిపోయిన తరువాతి సంయారియాపై జాతీయవాద చైనా ప్రభుత్వం తన అధికారం పునరుద్ఘాటించుకుందుకు రష్యా నిరోధించినది అంతేకాక, జాతీయవాద చైనా ప్రభుత్వంలో పోరాటంలో కమ్యూనిస్టులకు రష్యా తోడ్పడినది"

జాతీయవాద చైనా మొదట ప్రవేశపెట్టిన ముసాయిదాలో చైనాలో స్నేహసంధిని రష్యా "ఉల్లంఘించి" నట్లు చెప్పబడినది దానికి బదులుగా "స్నేహసంధి మరతులను పాటించి అమలు పరచనందుకు" అని మాటలు చేర్చాలంటూ తాయిలాండు ప్రతిపాదించిన సవరణ తీర్మానం వెనిపడి ఇక ఈ తీర్మానాన్ని భద్రత అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరుగుతుంది

రాజకీయ సంఘంలో జాతీయవాద చైనా తీర్మానానికి అనుకూలంగా 34 ఓట్లు, ప్రతికూలంగా 9 ఓట్లు వచ్చినవి 36 దేశాలు తటస్థంగా ఉన్నవి ఇండియా, ఇండోనేషియా, బర్మా, ఇజ్రేల్, అయిదు కమ్యూనిస్టు రాజ్యాలు ప్రతికూలంగా ఓటు చేసినవి తాటస్థ్యం వహించిన దేశాలలో బ్రిటన్ ఒకటి అమెరికా, జాతీయవాద చైనా, టర్కీ ఫిలిప్పీన్సు అనుకూలంగా ఓటు చేసినవి

సోవియెట్ ప్రతినిధి ఆరోపణ

అంతకు ముందు ఆ తీర్మానం పై జరిగిన చర్చలో ఆగ్నేయాసియా ప్రజలను అణచి వేయడానికి బ్రిటన్ కేంద్రంగా మరొక యుద్ధం ప్రారంభించడానికి అమెరికన్ సైన్యాధిపతులు కుట్రపన్నుతున్నారు"రని సోవియెట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ ఆరోపించాడు.

ఆగ్నేయాసియాలో దురాక్రమణ జరిగితే సమితికి తీర్యాదులేని, సమితి తరఫున తగిన చర్యలు జరపడమూతుందని అమెరికా ప్రతినిధి నిన్న రష్యా, చైనాలను హెచ్చరించాడు, అంతేకాక, బర్మాలోని జాతీయవాద చైనా సైన్యాలకు అమెరికా ఏ విధంగాను సహాయం చేయడం లేదనికూడా ఆయన ఖండితంగా చెప్పాడు

ఆయన ప్రసంగానికి సమాధానంగా జాకోబ్ మాలిక్ యీ రోజున ఇంకా యిలా చెప్పాడు:

"అరుదివిజన్ల కోమింటాంగ్ సైన్యం ఉత్తర బర్మాలో స్థావర మేర్పరుచుకుని ఉన్నది ఆ సైన్యంలో అధికారులుగా పనిచేస్తూ బాటికి శిక్షణ గరపుతున్నది అమెరికనులు బర్మా కేంద్రంగా మరొక యుద్ధం ప్రారంభించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నమిది

జాతీయవాద చైనా, రష్యా, వివాదాన్ని ఈ విధంగా కొనసాగించడం విరర్థకమని చెబుతూ యీ తీర్మానం విషయంలో తటస్థంగా ఉండదలుస్తున్నట్లు బ్రిటిషు ప్రతినిధి చెప్పాడు

'ఇండియాకు ధాన్యం సప్లయి ఋణాన్ని రద్దు చేయాలి'

అమెరికన్ శాసనసభలో ప్రతిపాదన

వాషింగ్టన్, జనవరి 30 క్రిందటి సంవత్సరం ఇండియాకు సప్లయిచేసిన ఆహారధాన్యాల విలువ 19 కోట్ల డాలర్లఋణాన్ను అమెరికా రద్దుచేయాలని డెమోక్రాట్ సభ్యుడు ఎఫ్ డి రూజ్వెల్టు నిన్న ప్రజాప్రతినిధిసభలో ఒక బిల్లు ప్రతిపాదించారు ఇండియా ఆహార సహాయదట్టంలో అప్పుగా పేర్కొనబడిన ఆ మొత్తాన్ని గ్రాంటుగా సవరించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

పాకిస్తానులో ధాన్యం కొరత

కరాచీ, జనవరి 28 పాకిస్తానులో సింధు రాష్ట్రంలో ధాన్యం ఎద్దడి ఏర్పడినందున లైసెన్సు లేకుండా ఎవ్వరూ ధాన్యాదులు గోధుమలు, బియ్యం, వాటి జన్యపదార్థాలు నిల్వచేయడానికి వీలులేదు ప్రస్తుతము టోకున వర్తకులైనా 2 వేల మణుగుల ఆహారధాన్యం కంటె ఎక్కువ నిల్వచేయకూడదు యిప్పు డెవరికైన ఎంతసరకు ఉన్నదో సింధురాష్ట్ర గవర్నమెంటుకు తెలియజేసి తత్రిలైసెన్సు పొందాలి పాత లైసెన్సులు 15 రోజులలోపల రద్దు అవుతాయి నిల్వసరకు సరిగ్గా తెలియజేయనివారిని ప్రాసిక్యూట్ చేసి వారి నిల్వసరకును సర్కారు కాజేయడం చేసుకుంటారు, అని సింధురాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది ధాన్యం కొనడానికి, అమ్మడానికి, నిల్వచేయడానికి లైసెన్సు పొందాలని ఉత్తర్వు జారీచేశారు పశ్చిమ పంజాబు రాష్ట్రంలో కూడా ఇటే ఆర్డర్లు జారీచేయబడినాయి పరిహద్దు రాష్ట్రాలులోను, కెలాంచిస్తానులోను ఇట్టి ఆర్డర్లు యిదివరకే జారీచేశారు

తూర్పు బెంగాలులో కూడా ఇట్టి ఆర్డరులను జారీచేసే విషయం ఆలోచింపబడుతోంది

పాతపట్నం పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. వి. గిరి ఎన్నిక

రాజమండ్రిలో దుర్గాబాయిగారి ఓటమి: విజయవాడనుంచి హరీంద్రనాథ ఛటోపాధ్యాయ ఎన్నిక

ఆంధ్రలో 19 పార్లమెంటు స్థానాల ఫలితం: కాంగ్రెసుకు 5 కాంగ్రెసేతరులకు 14

మద్రాస్, జనవరి 30 పాతపట్నం పార్లమెంటు సీటుకు కాంగ్రెసు అభ్యర్థి వి వి గిరిగారు 6 వేల 4 వందల మెజారిటీతో ఎన్నికైనారు. గిరిగారు పూర్వం రెండు కాంగ్రెసు మంత్రివర్గాలలోనూ మంత్రిగా పనిచేశారు ఇటీవల సిలోన్‌లో భారతప్రభుత్వంతరఫున హైకమిషనర్‌గా వ్యవహరించారు చిరకాలనుంచీ వీరుకార్మికనాయకుడుగా దేశంలో పేరుపొందారు

ఓటర్లు: 3,36,874 పోలైనవి 1,68,042

వి వి గిరి [కాం]	50,084
మదుసూధనహరిచంద్ర జగ్గదేవ్ బహదూర్ [స్వ]	43,689
నారాయణపాణి [కమ్యూ]	39,308
డి సూర్యనారాయణరెడ్డి [కృషికర్]	34,598

విజయవాడ పార్లమెంటు స్థానానికి కమ్యూనిస్టుల సుద్దతుతో పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి సుప్రసిద్ధ బెంగాలీ కవి హరీంద్రనాథ ఛటోపాధ్యాయగారు 72 వేల మెజారిటీతో ఎన్నికైనారు

ఇక్కడ వీరితో పోటీచేసిన ఆరుగురు అభ్యర్థులలో ఒక్కరు కాంగ్రెసు అభ్యర్థినికి మించో మిగతా వారందరికీ డిపాజిట్ పోయింది ఆంధ్రదేశంలో, ఆంధ్రేతరులు ఎన్నికలలో పోటీచేసి, అఖండ విజయం పొందడం యిదే ప్రథమం

రాజమండ్రి పార్లమెంటు జనరల్ స్థానానికి పోటీచేసిన అభ్యర్థిని శ్రీమతి సుమ్మర్డిదల దుర్గాబాయిగారు 6 వేల పోట్లతేడాతో ఓడిపోయినారు దుర్గాబాయిగారు ప్రస్తుత పార్లమెంటు సభ్యురాలు

ఈ స్థానానికి పోషలిస్టుపార్టీఅభ్యర్థి నల్లారెడ్డినాయుడుగారు యీ నిన్న కాయినారు. ఆంధ్రదేశంనుంచి పార్లమెంటుకు గెలుపొందిన పోషలిస్టులలో రెడ్డినాయుడుగారు రెండవవారు

రిజర్వుడుస్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థి పి సుందర్రావుగారు ఎన్నికైనారు

దక్షిణాదిన సీలంజిల్లా తిరుచెంగోడు పార్లమెంటు స్థానానికి పోటీచేసిన కాంగ్రెసుఅభ్యర్థి డా సుబ్బరాయన్ గారు ఓడిపోయినారు ఇక్కడ స్వతంత్ర అభ్యర్థి కందస్వామిగారు ఎన్నికైనారు

ఇవాళ ఫలితాలువెల్లడియైన జాబితాలు పార్లమెంటు స్థానాలలో ఒక్కటి కాంగ్రెసుకు వచ్చింది

పార్లమెంటులో మద్రాసురాష్ట్రానికి ఉన్న 75 స్థానాలలోనూ ఇప్పటికి 57 స్థానాలఫలితాలు వెల్లడింపబడినాయి ఇందులో కాంగ్రెసుకు 38 స్థానాలు కాంగ్రెసేతరులకు 19 స్థానాలులభించాయి

ఆంధ్రప్రాంతానికి పార్లమెంటులో ఉన్న 28 స్థానాలలో (యిది పై 75 లో చేరినవే) యిప్పటికి 19 స్థానాల ఫలితాలు వెల్లడియైనాయి కాంగ్రెసు కు 5, కమ్యూనిస్టు 4, సోషలిస్టు 2, కె ఎం పి పి 1, స్వతంత్రులు 7

విజయవాడ-స్వతంత్రి

విజయవాడ పార్లమెంటు సీటుకు స్వతంత్ర అభ్యర్థి హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ గెలుపొందారు

ఓటర్లు 3,67,722 పోలైనవి 2,64,691

హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ (స్వ)	1,24,320
శ్రీమతి కాల్యంపిన్నా (కాం)	49,396
శ్రీమతి భారతీదేవి రంగా (కృషికర్)	37,416
తులసీరావు (ప్రజా)	22,844
జి రామచంద్రరావు (గాంధీ సంఘం)	13,320
అప్పికట జోసఫ్ (స్వ)	8,918
కె ఎల్ నరసింహారావు(స్వ)	4,872
వి హెచ్ లక్ష్మణశాస్త్రి (రామరాజ్య పరిషత్తు)	3,605

ఓడిపోయినవారిలో కాంగ్రెసు అభ్యర్థికి తప్ప మిగిలినవారందరి డిపాజిట్లూ పోయాయి

రాజమండ్రి జనరల్ (సోషలిస్టు)

రాజమండ్రి పార్లమెంటు జనరల్ సీటుకు సోషలిస్టుపార్టీ అభ్యర్థి నల్లారెడ్డినాయుడుగారు 6 వేలపోట్ల మెజారిటీతో ఎన్నికైనారు వీరితో పోటీ

4 వ పేజీ చూడుడు

బ్రిటన్ ఆర్థికవ్యవస్థను చక్కదిద్దడానికి అతి కఠినచర్యలు

10 వేల మంది ప్రభుత్వోద్యోగుల తగ్గింపు: పార్లమెంటులో ఆర్థికమంత్రి బట్లర్ వివరణ

లండన్, జనవరి 29 ప్రస్తుత ఆర్థికదుస్థితిలోంచి బ్రిటనును ఒడ్డెక్కించడానికి ప్రభుత్వం కొన్ని కఠినమైన చర్యలను అమలుజరపబోతున్నట్లు బ్రిటిష్ కోశాధ్యక్షుడు రిఛర్డ్ బట్లర్ పార్లమెంటులో ఈ వేళ ప్రకటించాడు

ఆయన చేసిన ప్రతిపాదనలిని - క్రిందటి వివరంలో ప్రకటించిన దిగుమతుల తగ్గింపులకు తోడు కుమారు అదనంగా మరో 15 కోట్ల పౌండ్ల మేరకు దిగుమతులు తగ్గించబడతాయి, అంటే ఈ దిగుమతుల తగ్గింపులవల్ల ఏడాదికి మొత్తం 50 కోట్ల పౌండ్లు ఆదా అవుతుంది పాతాకు దిగుమతుల తగ్గింపుద్వారా 2 కోట్ల 20 లక్షల పౌండ్లు, పొగ్గు దిగుమతుల తగ్గింపు ద్వారా 25 లక్షల పౌండ్లు, విదేశాలకు వెళ్ళే యాత్రికుల అలవెన్సుల తగ్గింపు ద్వారా 1 కోటి 25 లక్షల పౌండ్లు ఆదా చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది దీనికితోడు 10 వేల మంది ప్రభుత్వోద్యోగులను ఈడా తగ్గించి వేయడానికి నిశ్చయించబడింది ఇందువల్ల ఏడాదికి 50 లక్షల పౌండ్లు ఆదా అవుతుంది, పోలీ, సహకారశాఖక్రింద ఆయే ఖర్చులోకూడా 13 లక్షల పౌండ్లు ఆదా చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది

పోలీసులకు మందులు ఇదివరకు ఉచితంగా ఇవ్వబడుతూవుండేవి, యిక నుంచి ప్రతి మందు చీటికి ఒక షిల్లింగు చొప్పున వసూలు చేయబడుతుంది పల్లచికిత్సకుగాను పోలీసులవద్దనుంచి 1 పౌండుకు మించకుండా వేసుకుబట్టి డబ్బు వసూలుచేయబడుతుంది, ఐతే, పిల్లలు గర్భిణీలు డబ్బేమీ ఇవ్వనక్కర్లేదు

మందులక్రింద 1 కోటి 20 లక్షల పౌండ్లు, దంతచికిత్సక్రింద 75 లక్షల పౌండ్లు ఆదాయం వస్తుందని అంచనా వేయబడింది

ట్యునీసియా

ట్యునిస్, జనవరి 29 ట్యునీసియాలో కేబినెటు ప్రాంతంలో ఫ్రెంచి ప్రభుత్వం తాబూట రెండు పటాలములను పోలీసుదళమున్నూ తాలాముందిని ఆరెస్టు చేశాయి ఈ ప్రాంతంలోనే ట్యునీసియనుల జాతీయ స్వాతంత్ర్యోద్యమం తీవ్రముగా ఉంది తూర్పు ట్యునీసియాలో మూతుబడ్డ ఒక విద్యుద్దుత్పత్తి యంత్రాలయాన్ని దుండగీండ్లు నేడు తగులబెట్టినందువల్ల 20 లక్షలు ఫ్రాంకుల సొత్తు నష్టమైంది మూత్రనుపద్ద గతిశుద్ధి వారం జాతీయవాదులతో జరిగిన ఘర్షణలో ముగ్గురు ఫ్రెంచి సైనికులు మరణించారు

నాయకులతో మెహర్ పాషాచర్చలు

సమైక్యతా సాధనకు ప్రధాని ప్రయత్నం

కైరో, జనవరి 29 దేశంలో వివిధ పక్షాలను కలుపుకొనివచ్చి నేషనల్ ఫ్రంటుఒకటి యేర్పాటుచేయాలని ఈజిప్టు నూతనప్రధాని అలీ మెహర్ పాషా తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతం వర్తిల్లుతున్న క్లిష్టపరిస్థితుల్లో తన మంత్రివర్గానికి సలహా సహాయాలు ఇస్తు బాసటగానిలిచేందుకు యిట్టి ఫ్రంటు ఏర్పాటుచేయటం అవశ్యకం అని మెహర్ పాషా అభిప్రాయం

మెహర్ పాషా ఈ వేళ మాజీ ప్రధానీ వఫద్ పార్టీనాయకుడు, అయిన సహీద్ పాషాను, యింకా యితరపార్టీల నాయకులను, అనేకమంది స్వతంత్ర రాజకీయవేత్తలను కలుసుకొని ఈ విషయమై తొలి సంప్రతింపులు జరిపాడు ఇవాళ సంప్రతింపుల ధోరణినిబట్టి, తాను నిర్మించగోరుతున్న నేషనల్ ఫ్రంట్ యింతో రెండు వారాల్లోపల తప్పక అవతరించగలదని మెహర్ పాషా దృఢంగా విశ్వసిస్తున్నాడు

బ్రిటన్‌తో మధ్యవర్తుల ద్వారాగాని లేక తామే ముఖాముఖిగాగాని సంప్రతింపులు జరపడానికి తింకేమీ అభ్యంతరం కనిపించటంలేదని, మెహర్ పాషా అన్నట్లు ఆయన సన్నిహితులొకరు బల్లడించాడు కైరోలో ఇటీవలి అల్లరులవల్ల నష్టం ఎంత జరిగిందీ స్వయంగా తెలుసుకోడానికి నూతనప్రధాని మెహర్ పాషా ఈ వేళ రాజధానీ నగరం అంతా కాలినడకను తిరిగి వచ్చాడు, ఈ అల్లరులవల్ల నగరం మొత్తంమీద 4 కోట్ల పౌండ్లనష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది

రాజకీయ నాయకులతో మెహర్ పాషా జరుపుతున్న సంప్రతింపుల ఉద్దేశ్యం నేషనల్ ఫ్రంటును నిర్మించటం ఒక్క వఫదీ పార్టీ ప్రతినిధులను, యింకా కొంతమంది ఇతర పార్టీల సభ్యులను ప్రభుత్వంలో చేర్చుకొని మంత్రివర్గాన్ని విస్తృతపరచాలనికూడా ఆయన ఆలోచిస్తున్నాడనీ, విషయజ్ఞులవల్ల తెలుస్తోంది

'సూయజ్ ఏషయంలో మా పట్టుదల సడలదు'

పార్లమెంట్ లో ఈడెన్ స్పష్టీకరణ

లండన్, జనవరి 29: "ఈజిప్టులో కొత్త ఒడంబడిక కుదిరేవరకూ, బ్రిటిష్‌సైన్యాలు సూయజ్ ప్రాంతంలో నిలవడాన్కుకొని వుంటాయి ఈజిప్టులో ఇటీవల జరిగిన సంఘటనవల్ల మా ఈ పట్టుదల సడలిపోతుందనుకోవటం చాలా పొరపాటు," అని బ్రిటిష్ విదేశాంగమంత్రి అంథోనీ ఈడెన్ కామన్సుసభలో ఈ వేళ ప్రకటించాడు

ఆంగ్లో ఈజిప్షన్ సంధి ఒడంబడికను సవరించే విషయమై ఈజిప్టు ప్రభుత్వముతో రాయబారాలు జరపడానికి బ్రిటన్ అభ్యంతర మేమీలేదనీ, అందుకు తాము ఇప్పుడూ ఎప్పుడుకూడ సిద్ధమేనని ఆయన అన్నాడు

"ఈజిప్టుకూ బ్రిటన్‌కూ వచ్చిన అభిప్రాయ భేదాలను సంతృప్తికరంగా పరిష్కారం చేసుకోవచ్చునని నా నమ్మకం ఈజిప్టుప్రజల జాతీయాకాంక్షలను పెరగనీయనంత మాత్రంచేత స్వతంత్రదేశాల భద్రతకు ముప్పు వాటిల్లుతుందేమోనని భయపడవలసిన అవసరం లేదు ఈ రెంటిని సమన్వయపరచే మార్గం తప్పక దొరుకుతుందని విశ్వసించేవారిలో నేనొకణ్ణి" అని ఆయన అన్నాడు.

గంటల పంచాంగం

ఖర సం॥ మాఘ శు॥ పంచమి
1952 సం॥ జనవరి 31 గురువారం
సు॥ సంచారు ప 2-5 ఉ భా ప 1-8 పర్యం రా 12-57 ల 2-32 వ
శు॥ శుక్ల త్రీ ఫిబ్రవరి 1 శుక్రవారం
శు॥ శుక్ల ప 1-16 రోజ ప 12-51 పర్యం లేదు

ఆంధ్రపత్రిక
ఒక రోజుకు యిరవయిరెండవది
ఉత్పత్తి కన్న మరణమే కలిగి ఆ
రోజుకు మరపేయబడిన జీవితము
పరమపర్యవసానమగు రెండో (మహాప్రళయము)

ఖర సం॥ మాఘ శు॥ పంచమి
గురువారం

దక్షిణ ఆఫ్రికా

ఐరోపా దేశస్థులు పూర్వం ఆఫ్రికాను 'చీకటి ఖండం' అని పేరుపెట్టారు ఆ పేరును అన్ని విధాలా సార్థకం చెయ్యాలని, ఇప్పుడు దక్షిణ ఆఫ్రికాలో పరిపాలన సాగిస్తున్న మలాన్ వర్ణ విధానాలను చీకటి మార్గాల ద్వారా ప్రయత్నం చేస్తున్నాడు ఈ ప్రయత్నాన్ని విఫలం చేయాలని, పూర్వం గాంధీ, ఇప్పుడు ఒక్క దక్షిణ ఆఫ్రికా భారతీయులేగాక, ఆఫ్రికన్‌లు గూడా ప్రయత్నం ప్రారంభించారు

దక్షిణ ఆఫ్రికాలో డా॥ మలాన్ అనుసరిస్తున్న జాతి ద్వేష విధానాన్ని ఒక్క దక్షిణ భారతీయులు, ఆఫ్రికనులేగాక, సర్వ ప్రపంచమున్నూ గర్హిస్తున్నది దక్షిణ భారతీయుల సమస్యనుగూర్చి సమితి సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించబడినప్పుడు ఒక్క దేశంగూడా డా॥ మలాన్ పక్షం పలక్క పోవడం ఇందుకు ఉదాహరణం అయినా డా॥ మలాన్ మాత్రం ఎవ్వరిని గణించని విధంగా "ఇండియా సమితిలో ఒక ముక్కాను కట్టింది ప్రపంచంలో ఐరోపీయులకు, కానివారికి మధ్య అంతరాన్ని రూపర చేయడమే ఈ ముక్కా ఆశయం" అని తన తోటాటు తక్కిన ప్రపంచం అంతాగూడా తన విధానాన్ని ధ్యేయంగా భావించాలన్నట్లు మాట్లాడ్డం మానలేదు

ఇట్టి పరిస్థితులలో దక్షిణ ఆఫ్రికా భారతీయులకేగాక, ఆఫ్రికనులకేగాక డా॥ మలాన్ విధానాలను ప్రతిఘటించి, తమ బ్రతుకును, అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని సంరక్షించుకోవడం తప్పనిసరి కార్యం లేదు. మహాత్మా గాంధీ మహనీయుడు శ్రీ మణిలాల్ గాంధీ మలాన్ విధానాలను ప్రతిఘటించడానికి అప్పుడే వ్యష్టి సత్యాగ్రహం ప్రారంభించి వున్నారు ఇప్పుడు దక్షిణ భారతీయ కాంగ్రెసు, దక్షిణ ఆఫ్రికా కాంగ్రెసుగూడా ఈ విధానాలను ప్రతిఘటించడానికి తీర్మానించుకున్నాయి ఈ రెండు సంస్థలవారు తమ ఉద్యమాన్ని ఎట్లా సాగించాలో నిర్ణయించుకొనే నిమిత్తం ఒక సమిష్టి కార్యాచరణసంఘాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యాచరణ సంఘంవారి పథకాన్ని అనుసరించి, ఫిబ్రవరి 6 నుంచి దక్షిణాఫ్రికాలో ప్రతిఘటనోద్యమం ప్రారంభమౌతుంది

డా॥ మలాన్ దక్షిణ ఆఫ్రికాలో ఐరోపియన్‌లు కాని వారిని హింసించడానికి బహు చట్టాలు చేసుకొని, ప్రభుత్వపరంగా విశేషాధికారాలు తన కూతురు కొని పుచ్చుకొని వున్నాడు ఇట్టి చట్టాల్లో ఓటర్ల ప్రాతినిధ్య చట్టం, కమ్యూనిజం దమనచట్టం, బంటూ అధికారాల చట్టం, ఘెట్టో చట్టం ముఖ్యంగా పేర్కొనదగినవై యున్నాయి అదీకాక అప్పుడే మలాన్ ప్రభుత్వం దక్షిణ ఆఫ్రికా భారతకాంగ్రెసు నాయకులను పోలీసులను నిరోధించినట్లు ఆరోపణలు చేసి జైలుల్లోవుంచింది ఈ సందర్భాల సన్నివేశాలను పరికించి చూస్తే, దక్షిణ ఆఫ్రికాలో, ఈ ప్రతిఘటనోద్యమం గడ్డు కష్టాలను ఎదుర్కొనవలసివున్నదనే వ్యక్తం అవుతున్నది అయితే దక్షిణ ఆఫ్రికాలోనే మలాన్ విధానాలను హర్షించని ఐరోపా జాతీయులు ఎంతోమంది వున్నారు ఇట్టి వారి సానుభూతిని కోల్పోని విధంగా ఆఫ్రికనులు, భారతీయులు ఈ ఉద్యమాన్ని నడుపుకోగల్గినట్లయితే, అందువల్ల తమకు, తమ ఉద్యమానికి కూడా మేలు చేకూరే సావకాశం వుంది

డా॥ మలాన్ జాతి విభేద విధానాలను ప్రతిఘటించడానికి ఎట్టి ఉద్యమం దక్షిణఆఫ్రికాలో ప్రారంభమైనా, దానిని భారతీయులు, ఆఫ్రికనులు ఒకరితో ఒకరు సహకరించుకుంటూ నడిపించడం యుక్తమని, భారత దేశానాయకులు భావిస్తున్నారు ముఖ్యంగా పండిత నెహ్రూ ఈ ఉద్యమం శాంతియుతమైన మార్గాలద్వారా జరగగలదని, అట్లా జరిగి మానవుని ఆత్మగౌరవం, మర్యాద, హుందాతనం స్పష్టంగా వ్యక్తంకాగలవని భావిస్తున్నారు దక్షిణ ఆఫ్రికా భారతీయులు ఈ విషయాన్ని గమనించి, తమకు పూర్వం ఇదే ఆశయం కోసం శాంతియుతమైన మార్గాల్లో కష్టించిన గాంధీ మహాత్ముని అడుగుజాడల్లోనే, ఇప్పుడు ఈ ఉద్యమాన్ని నిర్వహించి, విజయాన్ని సాధించగలరని ఆశిస్తున్నాం

బ్రిటన్‌కు 30 కోట్ల డాలర్ల సహాయం

అమెరికా నిర్ణయం హారిమన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 29 బ్రిటన్ ఆయుధోత్పత్తి కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగ కలందులకై అమెరికా ఈ సంవత్సరం (ప్రథమార్థంలో) బ్రిటన్‌కు 80 కోట్ల డాలర్ల సహాయం చేయడానికి నిశ్చయించిందని, అమెరికా జాతీయోద్రేకాశాఖ డైరెక్టరు ఎవరెల్ హారిమన్ నిన్నటి రోజున ప్రకటించాడు

"బ్రిటన్ ఆర్థిక పరిస్థితి కొనాటికి తీవ్రమైనదిగావుంది గడచిన అయిదేండ్ల లోను బ్రిటన్‌కు కొన్ని అత్యవసర మైన దినుసులకుగాను 158 కోట్ల 30 లక్షల డాలర్లు ఖర్చు పెట్టవలసి వచ్చినది; డిసెంబరు 31 న తేదీనాటికి బ్రిటన్ వద్ద సుమారు 2855 మిలియన్ డాలర్లు మాత్రమే నిలవ ఉన్నాయి డాలర్లు అదా చేయడానికి బ్రిటన్ తీవ్రముగా ప్రయత్నిస్తున్నప్పటికీ, కొన్ని అత్యవసరమైన ఖర్చులు తప్పనిసరి అవుతున్నాయి ఇటువంటి పరిస్థితిలో బ్రిటన్ రక్షణ కార్యక్రమం దెబ్బతినకుండా వుండాలంటే, అమెరికా బ్రిటన్‌కు ఆదుకోగలిగినప్పుడే అని హారిమన్ ప్రకటించాడు

ఇదివరలో కూడ కొని నిలకడగా కొన్ని 35 శేల టన్నుల రబ్బరును ప్రస్తుతపు ధరలకు అమెరికాకు అమ్మివేయడానికి బ్రిటన్ నిశ్చయించింది ఇది లాభకాటి బేరంఅని, అంతేకాక ఇందువల్ల అడుగంటివున్న తమ డాలర్లు నిల్వలుకూడా వృద్ధికావలసి బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది

పాకిస్థానుకు కోటి డాలర్ల సహాయం

కరాచి, జనవరి 29 శాస్త్రనిపుణులకు సమర్పించి శాంతిశాఖ సహాయమును చేయుటకొరకై నిర్ణయించబడిన కార్యనిధానము నమోదరించి పాకిస్తానుకు అమెరికా ఒకకోటి డాలర్లు సహాయము చేయుటకు అంగీకరించింది ఈ ఒడంబడిక ప్రకారమునాద రేపు కరాచీలో పంతళములు చేయబడును పాకిస్తాను ప్రభుత్వపు, ఆర్థిక వ్యవహార మంత్రి ఫజల్ రహమాను గారును పాకిస్తానులోఉన్న అమెరికను రాయబారి ఎ-బారక్ గారున్నూ దీనిమీద పంతళములు చేస్తారు.

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

రష్యా అధిక్షేపణ

పారిస్, జనవరి 29 మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ నిర్మాణంవల్ల ఆక్షేపణ తెలియచరుస్తూ సోవియట్ విదేశాంగమంత్రి ఈరోజున మాస్కోలోని అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధికి ఒక లేఖ అందచేశారు

మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ నిర్మాణ ప్రయత్నం ఇతరదేశాలపై దురాక్రమణకు పూనుకొనడానికి ప్రారంభింప లేదనిగూడా చిత్రాంబరు 19 న అమెరికా పంపిన లేఖకు యిచ్చిన సమాధానం

రష్యా తన సమాధానంలో యిలా తెలియపరచినది —

"మధ్యప్రాచ్య దేశాలపై ఏ దేశమూ దాడిజరపడంలేదు బ్రిటిష్ సైన్యాలు మాత్రం తమ స్థావరాలలో యుద్ధవర్తనలు జరుపుతున్నవి అందువల్ల మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ నిర్మించవలసిన అవశ్యకత ఏమీలేదు

"యూరపులో జనరల్ ఐసెన్‌హోవర్ కాయకర్తృత్వంక్రింద, మరి ప్రాచ్యంలో జపాన్ యుద్ధవాదుల సహకారంతోను అమెరికా యుద్ధ సన్నాహాలు చేస్తున్నది పోలియోటో యదానియన్ కుట్రూ యుద్ధకేంద్రాలు నెలకొల్పడమే అమెరికా లక్ష్యం మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ నిర్మాణంలో అమెరికా లక్ష్యం నెరవేరుతుంది మధ్యప్రాచ్య దేశాలమంచి తమ సైన్యాలను ఉపసంహరించడానికి చూడుగా అక్కడికి సహాయసైన్యాలు పంపడానికి చేస్తున్న ప్రయత్నాలవల్ల రష్యాపై దురాక్రమణకు పూనుకొనడమే అమెరికా లక్ష్యమని బుజాలు అవుతున్నది"

రష్యా పరిశ్రమల అధికాభివృద్ధి

లండను, జనవరి 29: గత రాత్రి మాస్కో రేడియో యీ క్రింది రీతిగా ప్రకటించింది: 1951 సంలో ఉద్దేశింపబడిన ప్రమాణం కంటే చాలా హెచ్చుగా రష్యాలోని పరిశ్రమల ఉత్పత్తి వృద్ధి అయింది ఇనుము ఉక్కు ఉత్పత్తి నూటికి 6 వంతున యనున్నూ, ఆహారపదార్థముల ఉత్పత్తి నూటికి 7 వంతువయనున్నూ, గృహనిర్మాణము నూటికి 6 చొప్పున యనున్నూ అధికంగాయుంది

జపానుతో రష్యా వర్తక ఒడంబడిక

టోకియో, జనవరి 29 జపానుతో రష్యా వర్తకపు ఒడంబడికను వ్రాసికోదలంచి యున్నదనియు బ్రిటిష్ జపాను వ్రత్యయమునకు లోనుకాకుండా జపాను పరిశ్రమలు తమ వర్తకపు సరుకులను అంగీకరించు చున్నదనియు, రష్యన్ ప్రతినిధివర్గములోని ఒక ప్రతినిధియగు డా మినిస్కీగారు టోకియోలో జరిగిన జపాను పారిశ్రామికుల సమావేశములో అన్నారు జపానునుంచి రష్యాకు కావలసిన వస్తువులను జపాను సప్లయి చేసినయెడల నే జపానుకు పరకులను రష్యా సప్లయి చేయగలదని అన్నారు పౌనులరూపంగానైనా సరే, డాలర్ల రూపంగానైనా సరే పరస్పరంగా కొత్త మాయలో గలమని చెప్పారు జపానులోని పెద్ద పెద్ద వ్యాపారసంస్థలతో రష్యా మంచి వ్యాపార సంబంధం కలుగజేసి కొని యీ వ్రాసి ఒడంబడికను వ్రాసికొనగలదని ఆశిస్తున్నానన్నారు జపాను ద్రవ్యమూలధనంలో జపాను చెల్లించవలసిన బాకీల తీర్మానమునకు యీ వ్యాపారం సహాయకారిగా ఉంటుందని జపాను ఆశిస్తోంది ఈ పద్ధతిలో (జపాను (దవ్య) బాకీలు 750 లక్షల పౌనులవరకు ఉంది పౌను ద్రవ్యమారకంగల యీ వర్తకపు ఒడంబడిక రష్యా-జపాను-బ్రిటనులకు త్రికుణంగా జరుగగలదు అని జపాను వర్తకులు భావిస్తున్నారు

16 వేల అపహృత స్త్రీల పునరుద్ధరణ

భారత ప్రభుత్వ కృషి

సిమ్లా, జనవరి 29: అపహృత స్త్రీలకోసం చేసిన పారిని వారి వారి బంధువులకు చేర్చడానికి భారత ప్రభుత్వ మేర్పరిచిన సంస్థ 1951 సం॥ డిసెంబరు అంతం వరకు 15,939 మంది అపహృత స్త్రీలను, పిల్లలను ఉద్ధరించిందని లెక్కలవల్ల తెలుస్తున్నది ఈ కాలంలో పాకిస్థానులో 6,886 హిందూ స్త్రీలు, శిశువుల ఉద్ధరణ మాత్రం జరిగింది గత డిసెంబరులో భారతదేశంలో 204 మంది అపహృత స్త్రీలు పిల్లల ఉద్ధరణ జరిగివుండగా పాకిస్థానులో 88 హిందూ స్త్రీల, పిల్లల ఉద్ధరణ మాత్రం జరిగింది

కృష్ణానది నీటిమట్టం

ఈ 26 న తేదీ ఉదయం, విజయవాడవద్ద కృష్ణానది నీటిమట్టం 3.2 అడుగులకు చేరి ప్రవహిస్తోంది.

మద్రాస్ కౌన్సిల్ నామినేషన్లు

ఫిబ్రవరి 11 లోపుగా దాఖలు కావాలి

మద్రాసు, జనవరి 29 మద్రాసు కౌన్సిలుకు స్థానిక సంస్థలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలు పదుగురిని నామినేట్ చేయడానికి నామినేషన్లు కోరుతూ గవర్నరు ప్రకటనలు వెలువడుతుంది ఈ ఎన్నికలకుగాను నామినేషన్లు అందుకోడం, పరిశీలన మొదలగు వ్యవహారాలకు యీ క్రింద తేదీలు నిర్ణయిస్తూ ప్రభుత్వప్రకటన ఫిబ్రవరి 1 న తేదీని జిల్లా పరిషత్తులు నామినేషన్లు యీ నెల 31 న తేదీ మండి ఫిబ్రవరి 11-న తేదీలోగా రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయంలో నెలవుతేది యేరోజునైనా దాఖలు చేయవచ్చును నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 12 న తేదీని జరుగుతుంది ఉపసంహరణకు ఆఖరురోజు ఫిబ్రవరి 15 ఓటర్లు పోస్టుద్వారా బాలెటు పత్రాలు అందచేయవలసి యున్నది ఆ బాలెటుపత్రాలు ఓటర్లకు మార్చి 1 లో అందచేస్తారు వారు వాటిని మార్చి 17 న తేదీ సా 5 గంటలోగా రిటర్నింగు ఆఫీసర్లకు పంపివేయాలి తిరువాళ ఓట్లలెక్కింపు వెంటనే జరిగి మార్చి 25 న తేదీలోగా ఫలితాలప్రకటన జరిగి ఎన్నికలుపూర్తి అవుతుంది

తమిళనాడు కాంగ్రెస్ నిర్ణయం

మద్రాసు, జనవరి 29 మద్రాసు కౌన్సిలుకు స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి జరుగబోయే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలబెట్టటానికి తమిళనాడు కాంగ్రెసు ఎన్నికల సంఘం నిశ్చయించియున్నట్లు తమిళనాడు కాంగ్రెసు కార్యాలయం ప్రకటన వెలువుడుతోంది ఈనియోజకవర్గంలో కాంగ్రెసు టిక్కెట్టుమీద పోటీచేయగోరేవారు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 6 తేదీలోగా తమిళనాడు కాంగ్రెసు కార్యాలయానికి అందజేయవలెను పట్టభద్రులు ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలబెట్టకుండుటకు కమిటీ నిశ్చయించింది

సహాయ సంపాదకుని మటుమాయం

హైద్రాబాద్ వర్గాల ఆశ్చర్యం

హైదరాబాదు, జనవరి 30 స్థానిక ఉర్దూ దినపత్రికకు చెందిన ఒక సహాయసంపాదకుడు బహు విచిత్రంగా మటుమాయమై పోవడంతో హైదరాబాదులో ఇవాళ సంభ్రమాశ్చర్యాలూ, కలవరమూ చెలరేగాయి 'సియాసత్ జిందగీ' అనే పత్రిక సంపాదకవర్గంలో పనిచేస్తున్న ఆలీ మీర్ ఆయాజ్ అనే ఆ సహాయ సంపాదకునికి "కమ్యూనిస్టులపై కొరాలు మిరియాల వ్రాతలు మానకపోతే చెడిపోతావు సుమా" అని కొన్నాళ్లుగా బెదిరింపులు వస్తున్నవట.

ఆదివారం రాత్రి 9 గంటలప్పుడు ఆఫీసులో మూర్ఛపని పనిచేసుకొంటూ వుండినాడని, అప్పుడెవరో ఇద్దరు అతనిని బయటకు పిలిచారనీ, ఆలీ మీర్ ఆయాజ్ తిరిగి రాలేదనీ, ఆ రాత్రి ఇంతిమటుకు తిరిగి రాలేదనీ, ఇంటికికూడ వెళ్ళినట్టులేదనీ, బంధువులు చూడవలసిన చోట్లల్లా వెదికి, అడిగవలసిన చోట్లల్లా అడిగి హతాశులైనారనీ పదరుపత్రిక ప్రధాన సంపాదకుడు ప్రొఫెసరు కె యస్ మేహ్రా పత్రికలకు తన్నుమూలం పంపించారు ఆయన పోలీసులకుకూడ ఈ సంగతి తెలియజేశాడు వారు దర్యాప్తు చేస్తున్నారు

పోలీసువర్గ తదుపరి ఇటువంటి సంఘటనలు కనీ వినీ ఎరిగివుండినందున ఇది ఊళ్లో చాలా కలవర కారణమయింది

దక్షిణాఫ్రికాలో శాసనోల్లంఘనం

మలాన్ బెదిరింపు

కేప్‌టౌన్, జనవరి 30, బంటూజాతి ప్రజలకు చట్ట ధిక్కారానికి ప్రేరేపించినట్లయితే ప్రభుత్వం తగిన తగ్గ లు జరుపుకుందని దక్షిణాఫ్రికా ప్రధాని మలాన్ నిన్న ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసును హెచ్చరించాడు

జాతి విచక్షణ విధానానికి అనుగుణంగా ప్రభుత్వం చేసిన చట్టాలను ఫిబ్రవరి 29 లోగా రద్దు చేయకపోతే ఏప్రిల్ 6 న బహిరంగ సభలు, నిరసన తెలియపరిచే ప్రదర్శనాలు జరపనున్నట్లు ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు ఇటీవల నిశ్చయించినది ఈ కాంగ్రెసు బంటూజాతికి ప్రాతినిధ్యం వహించే ప్రధాన సంస్థ

సత్యాగ్రహోద్యమం

జోహన్నస్‌బర్గు, జనవరి 28: దక్షిణాఫ్రికాలో తేలజాతులవారు నివాసము లేర్పరచుకొని 800 సంవత్సరములైనవి ఇరవయ్యాయిదు వేలమంది తెల్లజాతులవారు నల్లజాతులవారు పరస్పర ప్రాంతాలలో నివసించవలసిన పనిపడ్డకరణ చట్టములను శాసనోల్లంఘన సత్యాగ్రహోద్యమమును పై చెప్పిన త్రిశతాబ్దోత్సవం జరిగిన విమ్మటవారిగా చుటకు బ్రిటిష్ దక్షిణాఫ్రికాలోని భారతీయులను ఆఫ్రికాజాతివారును కలిసి నిర్వహించుకొన్నారని తేలుతున్నది కాంగ్రెసు తీర్మానించింది.

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [149]	ప్రజాపార్టీ [79]	కృషికార్ పార్టీ [61]	కమ్యూనిస్టు పార్టీ [61]	హిందూ మహాసభ పార్టీ [58]	విమోచన పార్టీ [58]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [288]	మొత్తం
పార్లమెంటు :	30	5	1	—	3	2	—	—	8	19
రాష్ట్ర అసెంబ్లీ.		.	—	—		—	—	—	—	—
1 శ్రీకాకుళం	15	2	—	4	.	1	—	—	1	8
2 విశాఖపట్టణం	14	.	1	5	2	4	—	—	2	14
3 తూ గోదావరి	16	4	4	1	4	—	1	—	—	14
4 ప గోదావరి	12	2	4	—	4	—	—	—	—	10
5 కృష్ణా	12	2	—	—	8	—	—	—	—	10
6 గుంటూరు	18	3	3	—	10	—	—	—	2	18
7 నెల్లూరు	13	5	2	—	3	—	—	—	3	13
8 చిత్తూరు	12	2	1	1	.	—	—	—	1	5
9 కడప	8	.	1	—	.	1	—	—	1	3
10 కర్నూలు	8	3	—	1	1	1	—	—	2	8
11 బళ్లారి	8	5	—	—	..	—	—	—	3	8
12 అనంతపురం	9	4	2	—	1	—	—	—	2	9
13 మద్రాసు	8	4	—	—	1	2	—	—	1	8
మొత్తం సీట్లు (అసెంబ్లీ)	153	36	18	12	34	9	1		18	128

ఎన్నికల రోజువారీ ఫలితాలు

పార్లమెంటు	కాంగ్రెసు	హిందూ మహాసభ	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ప్రంట్	కమ్యూనిస్టు	సోషలిస్టు ప్రంట్	కృషికార్	షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్	స్వతంత్రులు	జనతా పార్టీ	మొత్తం
ప్రజాప్రతినిధులసభ	140	3	7	..	5	6	5	...	2	21	14	203
రాష్ట్ర అసెంబ్లీలు												
మద్రాసు	375	139	13	33	.	...	54	..	12	2	59	32	344
హైద్రాబాద్	175	93	11		.		—	42	...	5	14	10	175
మైసూరు	99	62	3	6	..	.	1	.		2	8	.	82
ఒరిస్సా	140	51	10	.	...	.	7	...	..	...	19	23	110
మధ్యప్రదేశ్	232	170	1	6	..	..	—	..	...	...	21	4	202
ఉత్తరప్రదేశ్	430	.	..	...	...	..	—	..	..	...	..	.	...
వింధ్యప్రదేశ్	60	10	7		2	...	—	...	..	..	2	3	24
హిమాచల్	36	24	..	3	.	.	—	...	..	1	8	.	36
బొంబాయి	315	269	8	..	..	..	1		.	1	17	18	314
బీహారు	330	79	10	.	.	..	—	..	..	...	3	24	116
అస్సాం	108	45	3	2	.	.	—	.	..	..	6	6	62
పశ్చిమబంగాల్	238	108	..	10	5	..	18	...	...	...	10	18	169
కూర్గు	24	9	.	.	.	..	—	...	..	...	1	.	10
ఢిల్లీ	48	39	2	...	5	...	—	...	..	...	1	1	48
మధ్యభారత్	99	54	4	...	3	..	—	..	..	...	3	7	71
వింధ్యూ	60	14	...	2	1	...	1	...	.	.	5	8	31
పంజాబ్	126	20	..	.	.	...	3	...	...	...	4	3	30
రాజస్థాన్	160	30	1	1	3	..	—	.	4	...	18	10	67
సౌరాష్ట్ర	60	39	3	..	..	...	—	..	.		2	1	45
తిరువాన్కూర్-కొచిన్	108	44	12	..	.	32	—	.	...	...	11	9	108
భోపాల్	30	11		..	1	...	—	.	..	.	1	.	13
అజ్మీర్	30	15		..	3		—	...	...	..	3	2	23
మొత్తం	1465	91	70	23	37	91	47	16	13	237	193	2283

హైద్రాబాదులో పెరోల్‌పై 250 మంది కమ్యూనిస్టుల విడుదల

హైదరాబాదు జనవరి 29 పెరోలుపైన సంస్థానంలో సుమారు 250 మంది కమ్యూనిస్టులు విడుదలై నట్లు తెలుస్తున్నది ఇందులో డెమోక్రటిక్ ఫ్రంటు టికెట్టుమీద సంస్థాన శాసనసభకున్ను, ప్రజాసభకున్ను ఎన్నికయిన కొందరు నాయకులు గూడ ఉన్నారు

1952 మార్చి 81 లో వీరి పెరోలు గడువు, ప్రిసిడెంటిన్ డిటెన్యూస్ కమిటీతోపాటుగా ఏర్పాటు అయిపోతుంది పదవ చట్టాన్ని భారత ప్రభుత్వంవారు మరికొంత కాలం పొడిగించనట్లయితే తప్ప ఈ కమ్యూనిస్టులను మరి డిటెన్యూలో పెట్టడం పడదు అయినా, ఈ విషయంలో సంస్థాన ప్రభుత్వంవారు అవసరం కచ్చిన తరుణంలో యథాధికారిగా పరిస్థితిని పరిశీలిస్తారు.

సంస్థానం నలుమూలలా సుమారు 450 మంది డిటెన్యూలో ఉన్నారు అందులో 100 మంది విషయం ఇప్పుడు ప్రభుత్వంవారి పరిశీలనలో ఉన్నది.

టంగుటూరి దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు అధ్యక్షులైన డా॥ యస్ పాదూగారు యిలా అన్నారు ఆఫ్రికను జేనకలు కాంగ్రెసులో కలిసి ఇదివరకే భారతీయ కాంగ్రెసుసంస్థ ఒక జాయింటు కార్యక్రమమును ఇంగు కొరకే నిశ్చయించవలసిన పై చెప్పిన త్రిశతాబ్దోత్సవము ఎప్పటికి రేపటికి జరుగుతుంది ఆవాడు అధ్యక్షుడు పథకము జరుపవలసివని నిన్న ఇదివరకే భారత కాంగ్రెసు తీర్మానించింది.

డిటెన్యూల విడుదల

నెహ్రూకు బెంగాలు కమ్యూనిస్టుల విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 29: ఎన్నికల కోసం యిప్పుడు పెరోలులో వున్నట్టి ఫిబ్రవరి 1 న తిరిగి చెరసాలలకు పోల్చిపున్నట్టి డిటెన్యూలను విడుదల చేయాలని, లేదా వారి పెరోలు పొడిగించాలని ప్రాధేయపడి తంతి రాగ్రతు పెంగాలు కమ్యూనిస్టు నాయకులను జాఫర్ అహమ్మద్, జ్యోతిబాసుగారలు ప్రధాని పండిత నెహ్రూగారికి హోంమంత్రి డా॥ కట్జూగారికి పంపారు "మీరు, డా॥ కట్జూగారు జోక్యం కలిగించుకుని వెంటనే చర్య తీసుకోవాలి ఈ విషయమై పశ్చిమ బెంగాలు ప్రభుత్వ పైఖరి దుర్గ్రాహ్యంగా వున్నది' అని తంతి వార్తలో ఈ కమ్యూనిస్టు నాయకులు చెప్పుతున్నారు

భారత జాతీయ రైల్వే పనివారల పెడరేషను

న్యూఢిల్లీ, జనవరి 29 భారత జాతీయ రైల్వే పనివారల పెడరేషను సమావేశం మద్రాసులో ఫిబ్రవరి 17, 18 తేదీలందు జరుగుతుంది పై సమావేశం కార్యక్రమము తీర్మానాలు అలో చించటానికి కమిటీ కార్యవర్గం ఫిబ్రవరి 17 నే ఉదయం సమావేశమౌతుంది.

కాంది శీకులకు దేశముఖ్ హితవు

'పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలి'

బొంబాయి, జనవరి 29: కాందిశీకులు తాము ఏ కొత్తప్రదేశాల్లో వున్నారో, ఆ పరిసరాలలో సర్దుకుపోవడం అలవరచుకోవాలని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్ వారికి హితవుచెప్పారు

సింధురాష్ట్రం కాందిశీకులు తమ జీవ జనరల్ కాన్సెప్టు ఇచ్చినందుకు గాను మాట్లాడుతూ, కాందిశీకులు తాము కలవచ్చిన నివాసంయేర్పాటు చేసుకొన్న దేశంలోను, ఆదేశం ప్రజలతో సౌహార్దబుద్ధితో ప్రవర్తించవలసి వుంటుందని అయన అన్నారు

కాందిశీకులకు పునరావాసం నిమిత్తం ప్రభుత్వంతీసిన కృషినివివరిస్తూ కాందిశీకులకు యుద్ధం తరువాత లో అంతే చేయకపోయినా, పునరావాసం విషయమై కాయకర్తల రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము కృషి చేసాయని చెప్పకతప్పదని ఆర్థికమంత్రి అన్నారు.

మేజర్ జనరల్ భాస్కర్ కాందిశీకుల సహాయార్థం బొంబాయి ప్రభుత్వం చేసిన కృషిని అభినందించారు

హైద్రాబాదులో పిల్లల అపహరణ

హైదరాబాదు జనవరి 30 ఉళ్ళో పిల్లల అపహరణ ప్రబలంగా ఉన్నదని భీతిహాంగాలుంది, బార్కాలో ఒక 13 ఏండ్ల కుర్రవాడు అపహరింపబడినట్లు అనుకొంటున్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

విద్యుచ్ఛక్తి వ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు

విశ్వనాథంగారి విమర్శ

మద్రాసు, జనవరి 30: "మద్రాసు మంత్రివర్గ ఆర్థిక స్థాయీ సంఘంవారు కొన్ని విద్యుచ్ఛక్తి వ్యాప్తికి తమిళ జిల్లాలకు 80 లక్షలూ, తెలుగు జిల్లాలకు రూ 17 లక్షలూ మంజూరుచేసిన మొత్తాలకు వారే ఆమోదించాలి" అని మద్రాసు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు తెన్నేటి విశ్వనాథంగారు తెలుపుతున్నారు: శ్రీ విశ్వనాథం గారు ఇట్లా అన్నారు:- "ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థుల నిమిత్తం పని చేసిన వారికి ఈ గ్రాంటులు పరప్రసాదంగా ఉన్నవని ఒక పత్రికా ప్రతినిధి చెప్పినమాట వాస్తవం, పనిచేసిన వారిని ఏదో విధంగా తృప్తి పరచాలి గనుక గెలుపోటములతో వారికి నిమిత్తం లేదు పోనూ పోనూ కోటి రూపాయలు స్కీములు చిత్తం వచ్చినట్లు మంజూరు చేస్తున్నామనడం విపరీతం ఇది కొత్త స్కీములకాదనీ పాతవి బడ్జెటులో ఏర్పాటై పోయిందనీ చెప్పడం సమర్థనీయం స్కీములు సిద్ధమైనంత మాత్రాన అన్నీ మంజూరు చేస్తున్నామా? ఖర్చుగాకతిరిగిఇచ్చిన పనిపాలు అవుతుంది మళ్ళీ కొత్త స్కీములు మంజూరు చేయడం అపూర్వం అయితే డబ్బు ఖర్చు పెడతారుని వారు చెప్పవచ్చు ఎవరి చేసినా ఎవరైనా విమర్శించేవారు ఉంటారు కనుక కాదు ఈ విధంగా వ్యయం చేయదలిచామని పబ్లిక్ వర్క్స్ మంత్రిగారు అనడం మరి విపరీతం స్కీములు దర్యాప్తు పూర్తి అయితే పాలు చివరదాకా ఆగకచ్చు అవసరమని మంజూరైన స్కీములే చాలా అనులగాక ఫిబ్రవరి మార్చి మాసాల్లో డబ్బు త్రిప్పి ఇచ్చి చేస్తూ ఉంటాడ బడ్జెటులో ఉదహరిస్తే ఇప్పుడు మళ్ళీ మంజూరు ఎందుకు చెయ్యాల్సివస్తుందనీ అప్పుడు బడ్జెటులో చిక్కుతుంగా కేటాయించి ఎన్నికల సమయంలో యథేచ్ఛగా ఆ యా స్కీములను మంజూరు చేయదలిచారు గాబోలు! కుడి పోయాకగూడా అధ

11-వ తేదీనాటికే మంత్రి వర్గ నిర్మాణానికి చర్య

కొందరు సభ్యుల విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని గవర్నర్ స్వీకరించినట్లుసూచన

మద్రాసు, జనవరి 30. మద్రాసు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు తెన్నేటి విశ్వనాథంగారు, అసెంబ్లీ ఎన్నికలు సమాప్తంగావటంతోనే ఫిబ్రవరి 11 వ తేదీ నాటికి గవర్నరుగారు మంత్రివర్గ నిర్మాణానికి చర్య తీసుకోవాలనిచేసిన విజ్ఞప్తిని మద్రాసుగవర్నరుగారు ఆలోచిస్తున్నారనీ, ఈ సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి అభిప్రాయాన్నిగూడా వారు తెలుసుకున్నారనీ రాయకీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికలేగాక, కాన్సిలు ఎన్నికలుకూడా పూర్తి అయినప్పుడే మద్రాసు శాసనసభల ఎన్నికలు పూర్తి అయినట్లు పరిగణింపబడుతుందనీ, కాన్సిలులో సభ్యులుగా రాబోయే వారిని ఏ పార్టీగాని నాయకుడుగా ఎన్నుకొనేటట్లయితే అసెంబ్లీ ఎన్నికలు అవడంతోనే మంత్రివర్గ నిర్మాణానికి గవర్నరుగారు పూనుకోవడానికి వీలుగా కాన్సిలు ఎన్నికలయ్యే వరకూ మంత్రివర్గ నిర్మాణానికి చర్య తీసుకోరాదని ప్రభుత్వ పక్షంలోని కొందరి వాదమై ఉన్నది. మంత్రులలో అధిక సంఖ్యాకులు ఓడిపోయినప్పుడు మంత్రివర్గం ఇంకా కొనసాగించడం సంచిదిగాదనీ, తాత్కాలిక బడ్జెటును గూడా కొత్త అసెంబ్లీయే ఆమోదించడం శ్రేయస్కరమనీ, ప్రస్తుత మంత్రివర్గం యెంత త్వరితంగా రాజీనామా ఇస్తే అంత మంచిదనీ, అసెంబ్లీ ఎన్నికలైపోవడంతోనే మంత్రివర్గ నిర్మాణానికి చర్య తీసుకోవడానికి ఆక్షేపణలేదనీ మంత్రులలోనే ప్రబలమైన వర్గం యొక్క అభిప్రాయమైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులలో కర్తవ్యాన్ని గూర్చి కేంద్ర ప్రభుత్వ అధిపతులకు పరిస్థితులన్నీ వివరించేస్తూవారినూచన కోసం నిరీక్షిస్తున్నారని తెలుస్తోంది. మద్రాసు ముఖ్యమంత్రి, తమిళ, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు గూడా ఫిబ్రవరి 2 వ తేదీనాటికి ఢిల్లీ వెళ్లినప్పుడు తమతమ అభిప్రాయాలను వివరంగా కేంద్ర పార్లమెంటరీ బోర్డువారికి నివేదించి, వారితో సాకల్యంగా చర్చింద గలరనీ, మదరాసు మంత్రివర్గం తమ రాజీనామాలు ఎప్పుడు ఇవ్వవలెననే విషయంలో పార్లమెంటరీ బోర్డు ఉత్తర్వు ప్రకారం వ్యవహరించగలదనీ ఒక కాంగ్రెసు నాయకుడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియచేశారు.

ఓడిపోయిన మంత్రులు

ఓడిపోయినమంత్రులు మళ్ళీమంత్రులుగా రావడంగాని, కాన్సిలుకు పోటీ చెయ్యడంగాని సాధారణంగా సమంజసం గాదని ఆంధ్ర తమిళ కాంగ్రెసు అధ్యక్షులు అభిప్రాయపడుతున్నటుల వారి సన్నిహితులు తెలుపుతున్నారు. కాంగ్రెసు మహాసభఅధ్యక్షులు పండిత జవహర్ లాల్ నెహ్రూగారు గూడా ఓడిపోయినవారు మళ్ళీ రావడానికి అనుకూలంగా లేరని మద్రాసు నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది.

బొంబాయి అసెంబ్లీలో కాంగ్రెసు పక్షం అత్యధిక సంఖ్యాక స్థానాలను గెల్చింది గనుక, అక్కడ ఓడిపోయిన హోంమంత్రి మొరార్జీ దేశాయిని నాయకునిగా ఎన్నుకోవడానికీ, ఇక్కడ అసెంబ్లీ అత్యధిక సంఖ్యాక స్థానాలను గెలవలేకపోయిన కాంగ్రెసు పార్టీలో ఓడిపోయిన మంత్రులు మళ్ళీ వస్తామనడానికి పరిస్థితులలో సౌకర్యం లేదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

కాంగ్రెసుకు అత్యధిక సంఖ్యాకమైన బలం మదరాసు శాసనసభలో లేదు. గనుక కాంగ్రెసు బలమైన ప్రతిపక్షంగా ఉంటూ కాంగ్రెసు పంథను బలపరచుకోవడం అనన్యసరమని కాంగ్రెసువర్గాలలో ఒక అభిప్రాయం ఉన్నది. ప్రజాపార్టీవారు కాంగ్రెసేతర పక్షాలను సమీకరించి మంత్రివర్గ స్థాపనకు యత్నించేస్తున్నారు అభ్యుదయ శక్తులనుకూడగట్టుకొనే భారమంతా తమ భుజస్కంధాలపై వహించామని, అభ్యుదయ పక్షాలతో మద్రాసులో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి తీవ్రయత్నం చేస్తున్నామనీ కమ్యూనిస్టు నాయకులు చెబుతున్నారు. కాంగ్రెసు పక్షం వారు రాష్ట్రంలోని పరిస్థితిని కాంగ్రెసు కార్యవర్గంవారికి ఎరుకచేసి, వారి నిర్ణయం ప్రకారం వర్తించగలమంటున్నారు. కాంగ్రెసు కార్యసంఘంవారి నిర్ణయాన్నిబట్టి తమ ముందు పడక సాగగలదని కాంగ్రెసేతరపక్షాలవారు తెలుపుతున్నారు. ఈ లోపల శ్రమజీవులపార్టీ, కృషికులోక్ పార్టీ మున్నగు ఇతరపక్షాల వారితో ఉభయపక్షాలవారు సంప్రదింపులు జరుపుతున్నారు.

ఆంధ్రైక్యతాయత్నం

ఆంధ్రదేశంలో ఐకమత్యాన్ని సాధించి కాంగ్రెసును ఏవిధంగా బలపరచాలనే సంగతిని గూర్చి, గతంలో ప్రాస్తావించిన ఓటమిని గూర్చి ఆంధ్ర కాంగ్రెసు నాయకులు, ఆంధ్ర మంత్రులు నిన్న సాయంత్రం కాంధోలో ఆం. ప్ర కాం అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారి ఇంట్లో సమావేశమై దాదాపు రెండుగంటలసేపు ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు కాంగ్రెసు నుంచి వెడలిపోయిన వారితో మళ్ళీ రాజీ సంప్రదింపులు ప్రారంభించే ముందు వారు రాజీయత్నాలకు ఎంతవరకు సుముఖులుగా ఉంటారో, నాయకులు పరిశీలింప దలచారని తెలుస్తోంది ఈసందర్భంలో ఆంధ్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి చేసినవిజ్ఞప్తి నాయకులందరికీ రుచించక పోయినా కాంగ్రెసు సేవకులు చాలమంది హర్షిస్తున్నారు

ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజక వర్గాలకు కాంగ్రెసు పక్షాన అభ్యర్థులను నియమింపకుండుటకు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు తీర్మానించారని తెలుస్తోంది. స్థానిక సంస్థల నియోజకవర్గానికి అభ్యర్థుల నియమించే సంగతి ఫిబ్రవరి 6 వ తేదీన నిర్ణయింప గలరని గూడా తెలుస్తోంది.

కేంద్ర ఉపమంత్రుల ఓటమి

కేంద్ర అధిష్ఠానవర్గ అభిప్రాయం

ఈ యెన్నికలలో కేంద్ర మంత్రివర్గంలో ఒక ఉపమంత్రి ఒక సహాయ మంత్రి మాత్రము ఓడిపోయినారు. ఓడిపోయినవారు తమ అధికారపదవుల నుండి విరమించి పోవలెనని కోరుతారు. కాని,జరుగబోయే పార్లమెంటు సమావేశము పూర్తి అయ్యేవరకుగాని, కొత్త మంత్రివర్గము ఏర్పడేవరకుగాని పాతమంత్రులు తమ పదవులలోనే ఉండవలెనని పండిత నెహ్రూ కోరుతున్నారు. ఈ విషయమును కాంగ్రెస్ కార్యవర్గము సమావేశమైనప్పుడు చర్చిస్తుంది. అయితే, ఓడిపోయినమంత్రులు తిరిగి తమపదవులలోకి రావడానికి వీలుగా ఎనుక శాసనసభలలో వారికి సభ్యత్వం అళించే అవకాశములను కల్పించవచ్చునా అనే పెద్ద విషయాన్ని కూడా కాంగ్రెసు కార్యవర్గం చర్చిస్తుంది కేంద్రమంత్రివర్గంలో కాంగ్రెసుపార్టీకి బలం ఉంది. ఒక సహాయమంత్రి ఒక ఉపమంత్రి తప్ప ఎన్నికలకు నిలువబడినమంత్రులందరూ ఇంచుమించుగా తిరిగి ఎన్నుకోబడినట్లే. కాబట్టి కేంద్రప్రభుత్వ వర్గములో ఓడిపోయిన మంత్రులు ఇంకా అధికారం వహించి యుండడం కేంద్రము పరిపాలనా వ్యవహారశాస్త్రార్థము ప్రధాని పండిత నెహ్రూగారు యిష్టానుసారం జరుగవచ్చును

కాని, మద్రాసువంటి రాష్ట్రంలో పరిస్థితి మరొకరీతిగా ఉంది మద్రాసు మంత్రులలో అధికసంఖ్యాకులు ఎన్నికలలో ఓడిపోయినారు అదిన్నీగాక, ఇంతవరకూ అక్కడ అధికారం వహించిన కాంగ్రెసు పార్టీకి అసెంబ్లీలో మెజారిటీ బలం కొత్త ఎన్నికలలో రాలేదు ఓడిపోయిన మంత్రులు ఎనుక శాసనసభకు ఎన్నుకోబడే అవకాశమును వారికి కల్పించకూడదని కాంగ్రెసు వారులలో కొంతమంది అభిప్రాయంగా ఉంది. ఆ విధంగా వారికి అవకాశం యిచ్చేయెడల, ప్రతిపక్షపక్షమువారు ఆ విషయమును పురస్కరించుకొని, కాంగ్రెసుపార్టీని ఇంకా గర్హించి ఖండించడానికి వీలవుతుంది అన్నారు అట్టిపని కాంగ్రెసు పార్టీకి మరింత కీడు కలుగజేస్తుంది అన్నారు. ఎందుచేతనవగా మద్రాసువంటి రాష్ట్రంలో భిన్నపార్టీల సమష్టి సంకీర్ణ మంత్రివర్గము ఏర్పడవలసి ఉంటుంది. అటి పరిస్థితిలో ఓడిపోయిన మంత్రులను తీసికొనివచ్చి యీ కొత్త సంకీర్ణ మంత్రివర్గములో చేర్చడం కాంగ్రెసుపార్టీకి భంగకరము.

కాని బొంబాయిలోని పరిస్థితి మరోవిధంగా ఉంది అక్కడ కాంగ్రెసుకు అత్యధిక సంఖ్యాబలం లభించింది. కొత్తగా ఎన్నికయిన కాంగ్రెసుపార్టీ మెంబర్లు కావాలనిమొరార్జీ దేశాయిగారిని తిరిగి ఎన్నుకోబడేటట్లు చేయవచ్చు. ఆయనను ముఖ్యమంత్రిగా నియమించుకోవచ్చు. కాంగ్రెసు కార్యవర్గం కొలది దినాలలోనే యీ విషయాలను చర్చించి తమ అభిప్రాయాలను నిర్ణయిస్తారు మద్రాసులోను తిరువాన్కూరు కొచ్చిలోను సంకీర్ణ మంత్రివర్గములను ఏర్పాటు చేయవచ్చునా అనే విషయం కూడా చర్చింపబడుతుంది కాని, యీ విషయంలో కాంగ్రెసు నాయకులకు ఏకాభిప్రాయ మున్నట్లుగా కన్పించదు కాంగ్రెసు కార్యవర్గసభ ఢిల్లీలో యీ వారాంతమందు జరిగేటాటకి, మద్రాసులోగాని, తిరువాన్కూరు కొచ్చిలోగాని, స్థిరమైన మంత్రివర్గమును కాంగ్రెసుపార్టీ ఏర్పాటు చేయగల అవకాశములు అతిదూరమ ఉన్నట్లుగా కనిపిస్తూంది.

రిపబ్లిక్ వార్షికోత్సవంనాడు (26-వ తేదీన) రాష్ట్రపతి భవనంలో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గారు విదేశ రాయబారులకు విందుచేశారు నేపాల్ రాయబారి, వారినతి,ఫ్రెంచి రాయబారి, ఇథియోపియా ప్రతినిధి అధ్యక్షునితో ఆసీనులైవున్నారు

మద్రాసు నూతన శాసనసభ్యులు

శ్రీ రాజాసాగి సూర్యనారాయణ రాజుగారు

వీరు విశాఖజిల్లా పాయకరావుపేట నియోజకవర్గంనుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు వయస్సు 49 సం. లు. స్వగ్రామం తంగేడు. 1930 నుంచి తాలూకాబోర్డు సభ్యులుగాను కాంగ్రెసు సభ్యులుగాను ఉన్నారు ఇటీవలనే కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చారు.

శ్రీ మాదల నారాయణస్వామి గారు

వీరు గుంటూరుజిల్లా ఒంగోలునియోజక వర్గంనుండి జనరల్ స్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థిగా గెలుపొందారు వీరు కాశీ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయి ఎం ఎ చదివారు. 1943 నుండి ఒంగోలుతాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగాను జిల్లాకమిటీ సభ్యుడుగాను పనిచేశారు. ప్రస్తుతం ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీసభ్యుడుగా ఉన్నారు. స్వగ్రామం మైనంపాడు.

శ్రీ కనుకుర్తిమాల కొండయ్యగారు

వీరు గుంటూరుజిల్లా ఒంగోలు నియోజకవర్గంనుండి రిజర్వుడు స్థానానికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా గెలుపొందారు వయస్సు 26 సం.లు స్వగ్రామం టంగుటూరు. 1944 నుండి ప్రజోద్యమాలలో పాల్గొంటున్నారు.

శ్రీ కావలి నారాయణగారు

వీరు శ్రీకాకుళం నియోజకవర్గం నుండి రిజర్వుడు స్థానానికి కృషిక్ లోక్ అభ్యర్థిగా గెలుపొందారు. వయస్సు సుమారు 40 సం లు. వీరు చీపురుపల్లి తాలూకాలో హరిజన నాయకులు.

శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారు

వీరు పశ్చిమగోదావరిజిల్లా భీమవరం నియోజకవర్గం నుండి ప్రజాపార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. వయస్సు సుమారు 45 సం. లు. స్వగ్రామం పేండ్రగ్రామం. 1930 లో కాంగ్రెసులోచేరి ఆనంతర జరిపిన ఉద్యమాలలో పాల్గొని పెక్కుమార్లు కారాగారవాస మనుభవించారు వీరు ప్రకాశంగారి అనుయాయులలో ముఖ్యులు. వీరు చాలకాలం తాలూకా బోర్డు, జిల్లాబోర్డులలో సభ్యులుగా ఉన్నారు.

హైదరాబాద్‌లో వివిధరాజకీయ పక్షాల సమాలోచనలు

హైదరాబాద్, జనవరి 29. సంస్థాన శాసనసభలో ఉండగల పార్టీవారి పరిస్థితి వ్యక్తమయి పోవడంతో, శాసనసభలో తమతమ కార్యక్రమాలను గురించిన చర్చలతో వివిధ రాజకీయ పక్షాలవారూ నతిమతిమై పోతున్నారు.

తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుటకు ఫిబ్రవరిసెలమధ్యలో శాసనసభయందలి కాంగ్రెసు సభ్యులందరి సమావేశం ఒకటి జరపాలని ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులు బిందూగారు నిశ్చయించారు. భవిష్యత్ ప్రభుత్వపు కార్యక్రమం కూడా ఆ సభలో చర్చింపబడుతుంది.

శాసనసభలో 'కార్యకారియైన ఐక్యప్రతిఘటనను' ఏర్పాటు చేయడానికి తగిన మార్గోపాయాలు చెబుతుటకై పీపిల్సు డెమోక్రటిక్ ఫ్రంట్ కేంద్రసంఘంవారు ఫిబ్రవరి 7 వ తేదీ వాడు సమావేశం కానున్నారు. పార్టీ నాయకుని ఎన్నుకొనే విషయమూ, వాలుగు ఉప ఎన్నికలకూ నిలుపదగిన వారిని నిర్ణయించే విషయమూ కూడా ఆసభలో చర్చిస్తారు.

ఎన్నికల ఫలితాలనుగురించి పరిశీలన జరపడానికి సంస్థాన పోపలిస్టు పార్టీ కార్యవర్గంకూడా ఫిబ్రవరి 5-వ తేదీనాడు సమావేశం కానున్నది

ఎన్నికైన వారిలో నలుగురు (అందరూ కాంగ్రెసువారే,(పోటీలేకుండా ఎన్నికైనారు. వారి పేర్లివి : పాజిహాస్ లింగం (పర్గి), వీరాస్వామి (కొడంగల్ రిజర్వుడు) తులసీరాం (ఉద్గిర్ - రిజర్వుడు) రామారావు (కామారెడ్డి - రిజర్వుడు).

యావత్తు సంస్థానంలోని వోటర్ల మొత్తం 90,37,226 పోలైన వోట్లు 52 44,851.

తెలంగాణాలో కాంగ్రెసు వారు ఎక్కువగా దెబ్బతిన్నారు.ఎన్నికలకు అభ్యర్థులను నిలిపిన 83 స్థానాలపైకి కాంగ్రెసు వారికి 30 స్థానాలు వచ్చాయి. భంగుటకు 40 స్థానాలపైక 36 స్థానాలూ, పోపలిస్టులకు 46 పైకి "స్థానాలూ పెడరేషనుకు" పైకి 3స్థానాలూ, స్వతంత్రులకు 71 పైకి 5 స్థానాలూ వచ్చాయి

సంస్థాన శాసనసభలోని 175 స్థానాలకూ కాంగ్రెసువారు పోటీచేశారు. కాని యల్లందు జనరల్, రిజర్వుస్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు దాఖలు చేసుకొన్న నామినేషన్లు మాత్రం ఏవో సాంకేతిక కారణాలవల్ల త్రోసివేయబడినాయి.

మరాట్వాడాలో కాంగ్రెసుకు 44 పైకి 26, భంగుటకు 22 పైకి 6. పీడబ్ల్యు పార్టీకి 17 పైకి 10, ఫెడరేషనుకు 8 పైకి 2 స్థానాలు వచ్చాయి పోటీచేసిన 27 మంది స్వతంత్రులలోనూ, 28 మంది పోపలిస్టులలోనూ ఒక్కరన్నా గెలవలేదు.

కర్నాటక ప్రాంతంలో కాంగ్రెసుకు 36 పైకి 29 స్వతంత్రులకు 34 పైకి 7 స్థానాలు వచ్చాయి. పోటీ చేసిన 8 మంది భంగుట అభ్యర్థులలోనూ ఒక్కరన్నా గెలవలేదు.

హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో మొత్తం 10 స్థానాలపైకి కాంగ్రెసు 8 స్థానాలు గడించింది ర్ స్థానాలకు పోటీచేస్తే భంగుటకు ఒక్కటే ఒకస్థానం వచ్చింది. స్వతంత్రులు 18 మంది పోటీచేస్తే ఒక్కడు మాత్రం గెలిచాడు.

హైద్రాబాద్ అసెంబ్లీ ఆఖరు ఫలితాలు

మొత్తం 175 లో కాంగ్రెసుకు 93 స్థానాలు

హైదరాబాదు, జనవరి, 30

హైదరాబాదు సంస్థాన శాసనసభకు నిర్నయింపబడిన 175 మంది సభ్యుల ఎన్నిక పేటితో పరిసమాప్తమై పోయింది. పేటితో సంస్థాన శాసనసభ తాలూకు పార్టీవారీ పరిస్థితి పరిష్కారమై పోయింది పరిస్థితి ఇది. కాంగ్రెసు 93; పోపలిస్టులు 11; పీపిల్సు డెమోక్రటిక్ ఫ్రంట్ (కమ్యూనిస్టులు) 42. పెంగ్సు అండ్ వర్కర్సు పార్టీ (కమ్యూనిస్టు అభిమానులు) 10; షెడ్యూల్డ్ జాతుల ఫెడరేషన్ 5; స్వతంత్రులు 14 (మొత్తం 175)

మంథెనలో సోషలిస్టు గెలుపు

హైదరాబాదు, జనవరి 30

మంథెన నియోజకవర్గకంలో ఏకైక ప్రత్యర్థియైన కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి సోషలిస్టు అభ్యర్థి గెలుపొందాడు. అక్కడివోట్ల మొత్తం 44,093 పోలైనవోట్లు 25,447.

జి (శ్రీరాములు (సో)	19,006
రఘునాథ కాసీ (కాం)	6,441

ఉస్మానాబాదులో పి. డబ్ల్యు.పి. కాంగ్రెసు

ఉస్మానాబాదు జంట నియోజకవర్గంలో జనరల్ స్థానానికి పి. డబ్ల్యు పి. అభ్యర్థి ఉద్ధవరావుగారూ, రిజర్వు స్థానానికి కల్యాణ రావు గారూ ఎన్నికైనారు.

ఈనియోజకవర్గంలోని వోటర్ల మొత్తం 1,03,640 పోలైన వోట్లు 1,08,259

జనరల్ —	
ఉద్ధవరావు (పి డబ్ల్యు. పి)	25,066
వెంకటేశబాపూరావు (కాం)	20,425
డోంగ్రే కృష్ణ (స్వ)	6148
దత్తోబా ఈశ్వర (స్వ)	2,819
దత్తాత్రేయ గణేశ్ (సో)	2,177
భాస్కరరావు (హిందూమహాసభ)	1,949

చివరి 4 గురి ధరావత్తులు పోగొట్టుకొన్నారు.

రిజర్వు.—	
కల్యాణరావు [కాం]	23,715
ప్రహ్లాదరావు [ఫెడ]	21,844

చెల్లని వోట్లు 4,116.

బొంబాయి శాసనసభ

వివిధ పార్టీ పోటీచేసి గెల్చిన స్థానాలు: పోలైన ఓట్లు

బొంబాయి రాష్ట్రం శాసనసభకు వున్న 315 స్థానాలలోను 312 స్థానాలకు కాంగ్రెసు పోటీచేసింది ఈ ఎన్నికల్లో పాల్గొన్న ఇతర పార్టీలలో సోషలిస్టులు, పెజంట్సు వర్కర్సుపార్టీ, ఖేదత్ సంఘ్-లోక్ పక్షంకూటమి, షెడ్యూల్డు తెరగతులు ఫెడరేషను, కె ఎం. పీ., కమ్యూనిస్టుపార్టీ, రామరాజ్య పరిషత్తు, హిందూమహాసభ, జనసంఘం, పేర్గాన దగినవి. ఇవిగాక చిల్లర పార్టీలు, కాంగర్ కిసాన్‌పార్టీ, బోల్షివిక్ మజ్దూర్ పార్టీ, కృషిక్ లోక్‌పార్టీ, భారత్ లోక్ కాంగ్రెసు, భారతీయనివాస్తుక్ పండాక్, కిసాన్‌సభ, ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు) పక్షాలు ఈఎన్నికల్లో పాల్గొన్నవి వున్నాయి. స్వతంత్రులు 899 మందిదాకా పోటీకి నిలిచారు. మొత్తం 315 సీట్లలోను 314 సీట్లకు ఫలితాలు ప్రకటింపబడినాయి. పార్టీవారీగా ఈవిధంగా వున్నాయి

స్థానాలు : 315 మొ॥ఓట్లు. 16723381
ఫలితాలు : 314 పోలు : 11481221

పార్టీ	పోటీ చేసిన స్థానాలు.	గెల్చిన స్థానాలు	ఓట్లు.
కాంగ్రెస్	312	269	5571832
పోషలిష్టులు	180	8	1819178
పెజంట్సు, వర్కర్సు	86	14	759588
ఖేదత్ సంఘ్-లోక్ పక్షం	45	1	414463
షెడ్యూల్డు తెరగతులు	33	1	340372
కె ఎం పి పి	32	0	230100
కమ్యూనిష్టులు	25	1	181414
రామరాజ్య పరిషత్తు	84	0	113153
హిందూ మహాసభ	8	0	33503
జనసంఘం	3	0	10607
స్వతంత్రులు	216	17	1829997
చిల్లరపార్టీలు	68	3	475651

ఈ లోగ్రంథలో కాంగ్రెస్ గెలిచిన నాలుగుపోటి లేని స్థానాలు గూడా చేర్చబడినాయి స్వతంత్రులకు గాను వున్న ఓట్లు 2799 మంది స్వతంత్ర అభ్యర్థులతాలూకు ఓట్లు ఇవిగాక చెల్లని ఓట్లు 227253 దాకా వున్నాయి.

వివిధ రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాలు

పశ్చిమ బెంగాల్

కలకత్తా, జనవరి 29 నేడు పశ్చిమ బెంగాల్ శాసన సభలో కాంగ్రెసు మరి 17 స్థానాలను గెలవటంతో మొత్తం 238 సభ్యులుగల ఆసభలో కాంగ్రెసుకు 108 సీటాలు లభించినవి ఇంకా 69 స్థానాల ఫలితాలు రావలసి ఉన్నది కనుకనూ, ఖచ్చితమయిన మెజారిటీకి మరి 12 స్థానాలు లభిస్తే చాలును కనుకనూ, కాంగ్రెసును గడ్డు రాష్ట్రంగా భావించబడే ఈ రాష్ట్రంలో కూడా కాంగ్రెసుకు ఖచ్చితమయిన మెజారిటీ లభించగలదని చెప్పవచ్చును.

నేటి ఫలితాల్లో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన ఎసెంబ్లీ స్పీకర్ జలాన్ విజయం, సహకార శాఖ మంత్రి విజయం, ఎసెంబ్లీ కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్ పరాజయం తెప్పలో తిగ్గవి.

పశ్చిమ బెంగాల్ సోషలిస్టుపార్టీ నాయకుడు కిచిబాబు చెన్నీ ఆయన స్వస్థలమయిన బహరాలో నే కమ్యూనిస్టు చేతిలో ఘోర పరాజయాన్ని పొందారు. మొత్తం పోలయిన 18,665 వోట్లలో ఆయనకు 580 మాత్రమే వచ్చినవి

నేడు ఎన్నికఅయిన 17 మంది కాంగ్రెస్ అభ్యర్థులతో పాటుగా, ఇద్దరు కమ్యూనిస్టులు, నలుగురు ప్రజాపార్టీ అభ్యర్థులు, యునైటెడ్ సోషలిస్టు సంస్థ అభ్యర్థి ఒకరు, హిందూ మహాసభ అభ్యర్థి ఒకరూ ఎన్నికఅయినారు.

అజ్మీర్

అజ్మీర్, జనవరి 29 నేడు అజ్మీర్ శాసనసభకు మరి ముగ్గురు కాంగ్రెసు వారులు, ఒక స్వతంత్రుడు ఎన్నికఅయినారు దీనితో 30 మంది సభ్యులుగల ఆ శాసనసభలో 15 స్థానాలు కాంగ్రెసుకు లభ్యమయినవి. ఇంకా 7 స్థానాల ఫలితాలు రావలసి ఉన్నవి కనుక ఇక్కడకూడా కాంగ్రెసుకే మెజారిటీ రాగల అవకాశం కనిపిస్తున్నది.

పంజాబ్

అమృతసర్, జనవరి 29: నేడు పంజాబ్ శాసనసభకు 10 మంది కాంగ్రెసు వారులూ, ఇద్దరు కమ్యూనిస్టులూ, ఇద్దరు అకాలీలూ, ముగ్గురు స్వతంత్రులూ ఎన్నికఅయినారు.

రాజస్థాన్

జైపూర్, జనవరి 30: రాజస్థాన్ ముఖ్యమంత్రి జయనారాయణ్ వ్యాస్‌గారు నేడు మరొక నియోజకవర్గంలో ఓడిపోయినారు. ఇదివరకు రామరాజ్య పరిషత్ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన ఈయన ఇప్పుడు జోధ్‌పూర్ సిటీ (బి) లో జోధ్‌పూర్ మహారాజుచేత ఓడించబడ్డారు. అయితే మహారాజు 26 న నిమోన ప్రమాదంలో మరణించటంవల్ల ఉపఎన్నిక జరుగుతుంది.

నేడు రాజస్థాన్ శాసనసభకు మొత్తం నలుగురు స్వతంత్రులూ, 3గురు రామరాజ్య పరిషత్ అభ్యర్థులూ, ముగురు కాంగ్రెసువారులూ, ఇద్దరు కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థులూ, ఒక హిందూమహాసభ అభ్యర్థీ ఎన్నికఅయినారు

బీహార్

పాట్నా, జనవరి 30 నిన్న, నేడు బీహార్ శాసనసభకు 21 మంది కాంగ్రెసువారులూ, 5 గురు కిసాన్ పార్టీ అభ్యర్థులూ, ఇద్దరు సోషలిస్టులూ, ఒక జనతాపార్టీ అభ్యర్థీ, ఒక రామరాజ్య పరిషత్ అభ్యర్థీ ఎన్నికఅయినారు జనతాపార్టీ నాయకుడు రాజా కామాఖ్య నారాయణ్‌సింగ్ రెవన్యూ మంత్రి కృష్ణవల్లభ సహాయ్‌గారిని ఓడించారు కామాఖ్య నారాయణసింగ్ ఇప్పటికి మూడు నియోజక స్థానాలనుంచి ఎన్నికఅయినారు.

ఒరిస్సా

కటక్, జనవరి 29 నేడు ఒరిస్సా శాసన సభకు నలుగురు కాంగ్రెసువారులూ, ముగ్గురు కమ్యూనిస్టులూ, ఒక స్వతంత్రుడూ ఎన్నికఅయినారు

అస్సాం సోషలిస్టుపార్టీ అధ్యక్షుని విజయం

గౌహతీ, జనవరి 29: అస్సాం సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ గోస్వామి నేడు అస్సాం శాసనసభకు ఎన్నికఅయినారు. ఈయనకాక మరి 6 గురు కాంగ్రెసు వారులూ, ఒక స్వతంత్రుడూ కూడా నేడు ఎన్నికఅయినారు.

త్రిపురాలో తొలిఫలితాలు

కలకత్తా, జనవరి 29 30 మంది సభ్యులుగల త్రిపురా ఎలక్టరల్ కాలేజీకి నేడు మూడుఫలితాలు ప్రకటించబడినవి. ఇందులో రెండు కమ్యూనిస్టులకూ, ఒకటి స్వతంత్రునికీ లభించినవి.

వింధ్యప్రదేశ్

రేవా, జనవరి 29. నేడు వింధ్యప్రదేశ్ శాసనసభకు ఇద్దరు కాంగ్రెసువారులూ, ఇద్దరు సోషలిస్టులు ఎన్నికఅయినారు.

మధ్యప్రదేశ్

నాగపూరు, జనవరి 29: నేడు మధ్యప్రదేశ్ శాసనసభకు ఇద్దరు స్వతంత్రులూ, వీడుగురు కాంగ్రెసు అభ్యర్థులూ ఎన్నికఅయినారు.

పెప్సూ

పాటియాలా, జనవరి 29 నేడు పెప్సూ శాసనసభకు ఇద్దరు కాంగ్రెసువారులు ఎన్నికఅయినారు.

కూర్గు

మర్కారా, జనవరి 29. నేడు కూర్గు శాసనసభకు 6 గురు కాంగ్రెసువారులూ, కూర్గును పరిసర రాష్ట్రాలలో లీనం చేయరాదని వాదించే కక్షకు చెందిన స్వతంత్ర అభ్యర్థిఒకరూ ఎన్నికఅయినారు.

హిందూమహాసభ ఉపాధ్యక్షుని ఓటమి

అంబాలా, జనవరి 30, అఖిలభారత హిందూమహాసభ ఉపాధ్యక్షుడు డా॥ గోకుల్ చంద్ నరంగ్ పంజాబ్ శాసనసభకు కర్నాల్ సిటీనుంచి పోటీచేసి, కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడ్డది. జనసంఘంతరపున పోటీచేసి ఈయన 5779 వోట్ల తేడాతో ఓడిపోయినారు

సౌరాష్ట్రలో మరొక కాంగ్రెసు విజయం

రాజకోట, జనవరి 30: మధ్య సౌరాష్ట్ర పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి జీతేంద్ర జోషీ నేడు ఎన్నికి అయినారు.

సౌరాష్ట్ర శాసనసభకు నలుగురు కాంగ్రెసువారులు నిన్న ఎన్నికఅయినారు.

మధ్యభారత్

గ్వాలియర్, జనవరి 29 : నేడు మధ్యభారత్ శాసనసభకు 7 గురు కాంగ్రెసువారులూ, ఒక హిందూ మహాసభ అభ్యర్థీ ఎన్నికఅయినారు.

మైసూరు

బెంగుళూరు, జనవరి 30: నిన్న, నేడు కలిసి మరి నలుగురు కాంగ్రెసు అభ్యర్థులూ, ఒక ప్రజాపార్టీ అభ్యర్థి, ఒక షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్ అభ్యర్థీ ఎన్నికఅయినారు.

కాంగ్రెసు : పోరచ్-షికారీపూర్ జనరల్-హెచ్. సిద్దయ్య; రిజర్వు-గంగనాయక్; ములకల్మారు-ఎ. భీమప్పనాయక్; అర్కల్‌గూడ-జి వి తిమ్మప్పగౌడ; గోరిబిందూర్-ఎస్. సి. నాగయ్యరెడ్డి; మలవల్లి జనరల్-బి. సి. నాగరాజయ్యశెట్టి (కె. ఎం పీ.); రిజర్వు-ఎం. చిక్కలింగయ్య (షె కా. ఫె)

పార్లమెంటుకు సౌరాష్ట్ర హోంమంత్రి ఎన్నిక

రాజకోట, జనవరి 27: సౌరాష్ట్ర హోంమంత్రి ఆర్. యు పరీఖ్ నేడు జాల్వాడ్ నుంచి పార్లమెంటుకు ఎన్నికఅయినట్లు తెలుస్తున్నది.

త్యాగబ్రహ్మోత్సవం

త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు యిక్కడనండూరి రాఘవరాజుగారి భవనమందు యీ-17 నుంచి 21 వరకు శ్రీ నారద సంగీత విద్యాలయం ఆధ్వర్యాన జరిగాయి. సంగీత నిలయ ప్రధానోపాధ్యాయుడు వారణాసి బలరామయ్యగారు మొదటిరోజున గానకచ్చే

సుస్థిర ప్రభుత్వం: కొత్త ఎం. ఎల్. ఎల కర్తవ్యం

పి వరదరాజుల నాయుడు గారి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 29 దక్షిణ భారతంలో అశాంతి అగ్గిరాజుకొలు లాంటా నివారించేందుకు, రుతి ఎన్నికలు లైన యం ఎల్ ఎలు శీఘ్రంగా సమస్యను ప్రధానంగా యెంచి, కొంత అభిమానాలు, కులతత్వాలు కొంగ్రెంచి పనిచేయాలని, డా॥ పి రాజవరదరాజులు నాయుడుగారు విజ్ఞప్తి నిశ్చేస్తున్నారు

దా ఉత్తరాఎన్నికలలో కాంగ్రెసుఎంగుకు శిక్షిపోయింది కారణాలు ఏమైనవు పెట్టాలని నా ఉద్దేశ్యంగాదు కాంగ్రెసు ఓటమివల్ల కలిగ ఉపద్రవాన్ని ప్రజలు తెలుసుకొంటున్నారు శాంతి భద్రతాలక్ష్యము, అభ్యుదయాలకు సంఘటితీకృమప్పుడు నివారించేందుకు, గూడవంగా ఎన్నికైన శాసన సభ్యులంతా, రాష్ట్రంలో బలీయమైన ప్రభుత్వ నిర్మాణానికి కృషి చేయటం వారి పవిత్ర ధర్మం" అని నాయుడు గారు హెచ్చరిస్తున్నారు.

కృషిక్ ప్రజాపార్టీలను కాంగ్రెసులో చేర్చుకోవాలి

"మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థలో ఉన్న మిత్రులందరూ, కె యం పి, కృషిక్ వర్గాల మధ్య సమాధానం కుదిర్చి, ఆరెండు పార్టీలు దొలగైనా తిరిగి కాంగ్రెసులో చేరేటట్లు చేయాలి. లేకపోతే, శాసన సభలోని మిగతా కాంగ్రెసేతర పార్టీలన్నీకలసి, కాంగ్రెసు ప్రభుత్వాన్ని నేలికగా గద్దె దించివేస్తాయి" అని బారి న్యాయవాది బి. భీమారావు గారు హెచ్చరిస్తున్నారు

"విశ్వాస రాహిత్య తీర్మానంతో మంత్రివర్గం పడిపోగానే, గవర్నరు, శాసన సభను రద్దుచేసి కొత్త ఎన్నికలు జరపాల్సి వస్తుంది. ఆ ఎన్నికలలో, యివ్వడు వచ్చినన్ని స్థానాలుగూడా కాంగ్రెసుకు రాకపోవచ్చు. కమ్యూనిస్టులు అధికంగా నెగ్గవచ్చు. కాబట్టి, యిలాంటి పరిస్థితులు రాకుండా కె యం. పి. కృషిక్ పార్టీలను కాంగ్రెసు కలుపుకొని మంత్రివర్గాన్ని నిర్మించాలి మేధావంతులు, సమర్థులు అయిన పెద్ద మనుష్యులకు, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యత్వం యిప్పించి, వారిలో కొందరిని మంత్రివర్గంలోనికి తీసుకోవాలి" అని వీరు సూచిస్తున్నారు.

కమ్యూనిస్టుల ఆందోళన

కుధంర, జనవరి 28: అభ్యుదయ కాంక్షులైన కొత్త ఎం ఎల్ ఏ లంతా మిత్రమ మంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నించాలి; కమ్యూనిస్టు నాయకులైన ఉన్న కేసులను, వారంట్లను ప్రభుత్వం ఉపసంహరించాలి అని ప్రజలు అర్థించాలని హెచ్చరిస్తు, ఫ్రాన్సిక కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన జరిగిన సభలలో తీర్మానం చేయబడింది ఎన్నికలలో ఓడిపోయిన మంత్రులు రాజీనామా విశ్వాసనిసూడ ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

(పి. టి. ఐ)

'ఇప్పుడు ఈ బంగంలో ద్వారా ఆయ' చేసే కంట్రోస్యాం లేదు'

డి. గోర్వాలా వ్యాఖ్య

బొంబాయి, జనవరి 28 "ఇండియాలో ఆర్థికరంగంలో చలనమేమీ లేదు. ఆర్థిక పరిస్థితుల అభివృద్ధికి దోహదమిచ్చే ఉద్యమాలేమీ ప్రారంభం కాలే"దని పట్టభద్రులసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఎ. డి. గోర్వాలా నే డెక్కడ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:- "భారత ప్రభుత్వం తయారుచేసిన పంచవర్ష ప్రణాళికవల్ల ఆర్థిక వ్యవస్థా స్వరూపమేమీ మార్పు చెందదు జాతీయ దైన్యం పునరుద్ధరించి, దేశ పునర్నిర్మాణానికి దోహదమిచ్చే ప్రణాళిక ఈ నాడు అత్యంతావశ్యకం. జాతీయ సమస్యలకు సంబంధించి వంతవరకు రాజకీయరంగంలో భారత ప్రభుత్వం కొన్ని ఘనకార్యాలు సాధించినది. అంతర్జాతీయరంగంలో రక్షాప్రభావం క్రింద పడకుండా ఉండడం మంచిది"

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య

విజయవాడ, జనవరి 30: "ఫిబ్రవరి 3వ తేదీన ఢిల్లీలో సమావేశం కాబోతున్న కాంగ్రెసు కార్యవర్గం ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి తీవ్రంగా ఆలోచించ గలదని ఆశిస్తున్నాను" అని గుమ్మిడి దేవ సుబ్బారావుగారు ప్రకటిస్తున్నారు.

పార్లమెంటుకు ఎన్నికైన ఆంధ్ర సభ్యులంతా సమావేశమై సత్వర రాష్ట్ర నిర్మాణాని- తన చర్యలను గురించి యోచించాలని డా లంక సుందరంగారు చేసిన సూచనకు హర్షిస్తు, తెన్నేటి విశ్వనాథం గారు సూతన ఎం ఎల్, ఎలకు పంపిన సర్క్యులర్ లో రాష్ట్రప్రపక్తి లేకపోవడం శోచనీయమని సుబ్బారావుగారు అంటున్నారు.

కాంగ్రెసేతర పార్టీల నాయకుల సమావేశం జరిగిన సమయంలో పార్లమెంటు ఆంధ్రసభ్యుల సమావేశం జరగడం మంచిదని వీరు సూచిస్తున్నారు

(పి. టి. ఐ)

రాజధానిలో గాంధి వర్ధంతి

నెహ్రూ, కట్జూ ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 30 భారత భాగ్యవిధాత నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా నేడు ఢిల్లీ నలుమూలలనుంచి ప్రజలు వేలకొలదిగా స్త్రీలు, పురుషులు, పిలలు, ఆయన దివ్యస్మృతికి జోహారు లర్పించేనిమిత్తం రాజఘాట్ తెల్లవారీ తెల్లవారక ముందునుంచి రావడం ప్రారంభించారు. రాజఘాట్ వద్ద ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో మూత్రయజ్ఞం పేర్కొనదగింది ఇందులో పండితనెహ్రూ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, డా॥ కట్జూ, ఇంకా ఎంతోమంది పురప్రముఖులు పాల్గొన్నారు.

పండిట్ నెహ్రూ తన చేతులు శ్రీమతి విజయలక్ష్మితోసహా 8½ గంటలను రాజఘాట్ వద్దకు వచ్చారు గీతాపారాయణం, అనంతరం, అంతేమహాత్ముని సమాధిమీద పూలమాలలు వుంచి, కొన్ని నిమిషాలపాటు విచారులై, భక్తిపూర్వకంగా ఆ సమాధి ముందు నిలబడ్డారు డాక్టరు కట్జూ, ఇంకా ఇతర మంత్రులుగూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉదయం 9½ గంటలకు మూత్రయజ్ఞం ప్రారంభమైంది పండిట్ నెహ్రూ ఇందులో పాల్గొన్నారు. ఇంతకుపూర్వం బిర్లా భవనంలో ఉదయం 8½ గంటలకు ప్రార్థనా సమావేశం జరిగింది. ఇది మహాత్ముణ్ణి గాంధేజీ నేలకు ఒరిగించిన ప్రదేశంలో జరిగింది నెహ్రూ ఈ ప్రార్థనలలో గూడా పాల్గొన్నారు

రాజఘాట్‌కు వచ్చిన అశేషజనం గూడా పుష్పమాలలను గాంధీ సమాధిమీద వుంచి జాతిపితపట్ల తమకుగల గౌరవాదికాలను ప్రదర్శించుకొన్నారు.

అహమ్మదాబాదు, జనవరి 30 సబర్మతీ హరిజన్ ఆశ్రమంలో గాంధీజీ నాల్గవ సాంవత్సరీకం సందర్భంలో ప్రార్థనలు, మూత్రయజ్ఞం జరిగాయి.

పార్లమెంటు స్పీకరు శ్రీ జి. వి మావ్‌లంకర్ ఈ ప్రార్థనలలో సమూత్రయజ్ఞంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ ఒక్క భారతి స్వాతంత్ర్యం కోసమే గాక, ప్రపంచాన్ని యుద్ధాన్నుంచి సంరక్షించడానికి గూడా ఉపతిరించాడు. ఆయన అందునిమిత్తం ఉపయోగించిన సాధనాలలో రాట్నం గూడా ఒక టి. ఆయన మన ముందువుంచిన లక్ష్యాన్ని సాధించడంలో దాన్ని మనం విస్మరించరాదు అని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ అపజయాలు

శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్య

పేరలీ, జనవరి 29: "జనరల్ యెన్నికలలో కాంగ్రెసుకు ఘోర పరాజయం కలిగింది. కాంగ్రెసుఅభ్యర్థులు ఎన్నికఅయిన తావులలో వారికి స్వల్పమోట్లు మాత్రమే హెచ్చుగా వచ్చాయి. ఈ విజయంకేవలం నామమాత్రము. పరిస్థితులను సింహావలోకనం చేయడానికి సమావేశమయ్యే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యీ విషయాన్ని ఉపేక్షించదని ఆశిస్తున్నాను" అని పోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ ఎన్నికలసభలో ఉపన్యసిస్తూ నుడివారు.

శ్రీ జయప్రకాశ్ యింకా యిలా అన్నారు '1947 సం. నులో దేశం స్వతంత్రమైనప్పుడు కోటాను కోట్ల భారతీయుల ఉత్సాహానికి పట్టపగ్గాలు లేకుండావుండెను గంగాప్రవాహాన్ని పోలిన యీ ఉత్సాహాన్ని సుక్రమ మార్గాలలో పెట్టే అవకాశం పండితి నెహ్రూకు పూర్తిగాఉండెను కాని ఆయన దానినిన క్రమ మార్గాలలో పెట్టజాలక పోయారు. ఈ మహానాయకునిపై ఆసియా ఖండమను గంపెంతో ఆశ పెట్టుకొని వుండెను కాని ఆసియాఖండాని కంతటికి ఆయన ఆశాభంగం కలిగించారు. ఈ నాలుగున్నర సంవత్సరముల మధ్యలోనే కాంగ్రెసు పార్టీ పెట్టుబడిదార్లను, మిల్లుయజమానులను ఒలపరిచింది. వారు అపరిమితంగా లాభాలు పొందడానికి అంగీకరించింది సోషలిసుసిద్ధాంతాల్లో తనకు నమ్మకం కలదని పండిత నెహ్రూ చేసిన ప్రకటన నిజమే అయినట్టయితే ఆయన కాంగ్రెసును వదలి పెట్టి సోషలిస్టు పార్టీలో చేరవలసింది.

ఆంధ్రరాష్ట్ర సాధనకు సత్యాగ్రహం తగదు

ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రరాష్ట్ర సంపాదనకు సత్యాగ్రహం ఎంతమాత్రమూ తగదని, సత్యాగ్రహం ప్రారంభించేట్లయితే "ఆ పోరాటాలు లైనవారి ఆగతాయితనానికి అవకాశం యివ్వడమే అంధ్రరాష్ట్రం వెనుకకు నెట్టడమే జరుగుతుందని రాజమండ్రి నుంచి ఓగిరాల వెంకటసుబ్బారావు గారు హెచ్చరిస్తున్నారు.

"కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ప్రభుత్వాలు యేర్పడినతరువాత, మనం మన ప్రతినిధులద్వారా రాష్ట్రం విషయం ప్రభుత్వాలకు తెలుపుకొనిసాధించేవరకూ కృషిచేయవచ్చును అందరి దృష్టిని రాష్ట్ర నిర్మాణంపై కేంద్రీకరించవచ్చును" అని వీరు సూచిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శుల ఓటమి

ఇంకో మూడుస్థానాలకు కమ్యూనిస్టుల ఎన్నిక

శ్రీకాకుళంజిల్లాలో కృషిక్‌పార్టీ గెలుపు

మద్రాసు, జనవరి 30 ఆంధ్రప్రాంతంలో యివాళ మరో ఆరు ఎసెంబ్లీ స్థానాల ఫలితాలు వెల్లడింపబడినవి వీటిలో మూడు స్థానాలు కమ్యూనిస్టులకు, రెండు కృషికుపార్టీ వారికి ఒకటి స్వతంత్రునికి అభించాయి

నర్సాపురం ఎసెంబ్లీ ద్విసభ్యనియోజకవర్గం జనరల్ స్థానానికి పోటీచేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజు గారు ఓడిపోయినారు ఇక్కడి జనరల్ రిజర్వుడు స్థానాలను రెంటినీ కమ్యూనిస్టులు గెల్చుకున్నారు.

చిత్తూరు ఎసెంబ్లీ జనరల్ స్థానానికి పోటీచేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి, అజిల్లా బోర్డు అధ్యక్షుడు యస్ పి. చెంగల్రాయనాయుడుగారు ఓడిపోయినారు. ఈ స్థానానికి స్వతంత్రఅభ్యర్థి చిన్నమ్మారెడ్డిగారు ఎన్నికైనారు ఈ నియోజకవర్గం రిజర్వుడు స్థానానికి కృషికార్ పార్టీ అభ్యర్థి సింగారం పోటిలేకుండా యిదివరకే నెగ్గారు.

శ్రీకాకుళంజిల్లా పలోంజారం నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి పి పుండరీకాక్షాచారి, సాలూరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి పుని పెట్టి వెంకటనారాయణదొర-ఉభయులు కృషికార్ పార్టి అభ్యర్థులు-ఎన్నికైనారు

శ్రీకాకుళం జిల్లాలో యిప్పటికి 8 స్థానాల ఫలితాలు వెల్లడియైనాయి వీటిలో 4 కృషికార్ పార్టీ 2 కాంగ్రెసు 1 సోషలిస్టు 1 స్వతంత్ర గెల్చుకొన్నారు ఇంకా 7 స్థానాల ఫలితాలు తెలియాలి. చిత్తూరు జిల్లాలో యిప్పటికి ఫలితాలు తెలిసిన 5 స్థానాలలో 2 కాంగ్రెసుకు 1 కె యం పి. కి 1 కృషిక్‌పార్టీకి లభించాయి ఇంకా 7 స్థానాల ఫలితాలు రావాలి

ఇవాళటివరకూ ఆంధ్రలో మొత్తం 128 ఎసెంబ్లీ స్థానాలు ఫలితాలు వెల్లడింపబడినాయి వీటిలో · కాంగ్రెసు (మద్రాసు బళ్లారి సహా) 86, కమ్యూనిస్టు 34, కె. యం పి 18, కృషిక్ 12, సోషలిస్టు 8, షె. తి. ఫె 1, స్వతంత్రులు 18

రాష్ట్రం మొత్తంమీద 375 ఎసెంబ్లి స్థానాలలోనూ 343 స్థానాల ఫలితాలు వెల్లడింపబడినవి

కాంగ్రెసు 139, కమ్యూనిస్టు 54, కె. యం. పి. 33, తిమిళ టాయిలర్సీ 17, సోషలిస్టు 13, కృషిక్ 12, కామన్ వీలు 6, ముస్లింలీగు 5, షె. తి, ఫె 2, ఫార్వర్డుబ్లాక్ 3, జస్టిస్ 1, స్వతంత్రులు 56.

వివరాలు

సోంపేట- ఎసెంబ్లీ (కృషిక్‌లోక్)

గౌతు లచ్చన్న (కృషిక్) 13841
పొట్నూరి స్వామిబాబు (కాం) 5424
జగన్నాథ రాజమణి రాజదేవ్ (స్వ) 3071
మరుపు పద్మనాభం (కమ్యూ) 6772
సేనాపతి కృష్ణమూర్తి (స్వ) 3804
చివరి ఇద్దరి ధరావత్ పోయినది

హొంజారం-కృషిక్‌లోక్

శ్రీ కాకుళం జిల్లాలోని యీ నియోజకవర్గంలో కృషిక్‌లోక్ పార్టీ అభ్యర్థి పి పుండరీకాక్షాచారి గారు ఎన్నికైనారు

ఓటర్లు 82,667
పోలైనవి 45,628
పి. పుండరీకాక్షాచారి (కృషిక్) 16,781
పి. శ్రీరంగ నాయకులు నాయుడు (స్వ) 15,846
పైడి నరసింహ అప్పారావు (కాం) 13,051

సాలూరు—(కృషిక్‌లోక్)

శ్రీకాకుళం జిల్లాలోని సాలూరు నియోజకవర్గంలో కృషిక్‌లోక్‌పార్టీ అభ్యర్థి కూనిశెట్టి వెంకటనారాయణదొరగారు ఎన్నికైనారు.

కె. వెంకటనారాయణదొర (కృషిక్) 19,407
అల్లు ఎరుకనాయుడు (కాం) 6,760
అలజంగి రామమూర్తి (సో) 6,231
కొట్టక్కి చిరంజీవి (స్వ) 3,944
చిరంజీవిగారి డిపాజిట్టుపోయింది.

చిత్తూరు; జనరల్ [స్వతంత్ర]

చిత్తూరు జనరల్ అసెంబ్లీ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థి పి చిన్నమ్మా రెడ్డిగారు ఎన్నికైనారు వీరితో పోటీచేసిన వారిలో జిల్లా బోర్డు అధ్యక్షుడు ఎస్ పి చెంగల్రాయ నాయుడుగారు కూడా వున్నారు

ఓటర్లు: 1,61,933
పోలైనవి: 1,07,910
జి చిన్నమ్మారెడ్డి (స్వ) 41,659
ఎస్. పి చెంగల్రాయనాయుడు (కాం) 33,171
పి. రాజగోపాలనాయుడు (కృషిక్) 33,080

చిత్తూరు రిజర్వుడు సీటుకు కృషిక్‌లోక్ పార్టీ అభ్యర్థి శృంగారం గారు పోటీలేకుండా యిదివరకే ఎన్నికయినారు.

సర్వాపురం,_ జనరల్- [కమ్యూనిస్టు]

పశ్చిమ గోదావరి జిల్లాలోని యీ అసెంబ్లీ జనరల్ స్థానం కమ్యూనిస్టు అభ్యర్థి భూపతిరాజు లక్ష్మీ నరసింహరాజుగారికి లభించింది వీరితో పోటీ చేసిన వారిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి, సత్యనారాయణ రాజు గారుకూడా వున్నారు.

ఓటర్లు 1,53,263
పోలైనవి. 1,26,179
బి. లక్ష్మీ నరసింహరాజు (కమ్యూ) 50,746
అల్లూరి సత్యనారాయణ రాజు (కాం) 27,016
జి. వెంకటరెడ్డి నాయుడు (ప్రజా) 26,894
ఐ సత్యనారాయణరాజు (సో) 5,500
పి బార్లెసు (స్వ) 2,420
రాజా కలిదిండి కుమారలక్ష్మి నరసింహరాజాబహదూర్ (స్వ) 1,881
బి. సుబ్రహ్మణ్యం (స్వ) 1,444
చివరి ఇద్దరి డిపాజిట్టు పోయింది

నర్సాపురం రిజర్వుడు (కమ్యూనిస్టు)

కమ్యూనిస్టు అభ్యర్థి పి. శ్యామసుందరరావుగారు ఎన్నికైనారు

పి శ్యామసుందరరావు(కమ్యూ) 39,557
జి. వెంకన్న (ప్రజా) 28,818
డి పెదమాట్లు (కాం) 27,512
జి అరుణకుమార్ (షె కా. ఫె.) 9,174
రద్దు అయిన ఓట్లు 5,717
ఐ. సత్యనారాయణ రాజు, పి. బార్లెసు, బి. సుబ్రహ్మణ్యం, జి అరుణకుమార్, రాజాకలిదిండి కుమారలక్ష్మి నరసింహరాజా బహదూర్ గార్లు డిపాజిట్లు పోయాయి

కమలాపురం-కమ్యూనిస్టు

కడప జిల్లాలోని యీ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి ఎన్. శివరామిరెడ్డిగారు ఎన్నికైనారు.

ఓటర్లు 74,303 పోలైనవి 48,455
ఎన్ శివరామిరెడ్డి (కమ్యూ) 24,787
రామలింగారెడ్డి (కాం) 19,785
జి. గంగిరెడ్డి (స్వ) 3,898
గంగిరెడ్డిగారి డిపాజిట్టు పోయింది

దివి ఎశెంబ్లీ జనరల్ స్థానం

కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచే సూచన

విజయవాడ, జనవరి 30 దివి ఎసెంబ్లీ నియోజక వర్గంలో జనరల్ స్థానానికి పోలైన ఓట్లు లెక్కింపు జరుగుతోంది మొత్తం పోలైన 96 వేల ఓట్లలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి పండ్ల రామలింగయ్య గారికి 46 వేలు కాంగ్రెసు అభ్యర్థిగొట్టి పాటిబ్రహ్మయ్యగారికి 24465 ఓట్లు వచ్చినట్లు తెలుస్తున్నది. మిగతా అభ్యర్థుల ఓట్లు లెక్కపెడుతున్నారు.

పెరంబలూరు జనరల్-స్వతంత్ర

తిరుచినాపల్లి జిల్లాలోని పెరంబలూరు అసెంబ్లీ జనరల్ సీటుకు స్వతంత్ర అభ్యర్థి పరమశివన్ గారు ఎన్నికైనారు.

ఓటర్లు 1,85,101 పోలైనవి 1,57,788
పరమశివన్ (స్వ) 25,411
సి తిరుమేలు (శ్రమజీవులు) 20,524
పి పెరుమాళ్ రెడ్డియార్ [కాం] 15,874
జగన్నాథ రెడ్డియార్ [స్వ] 7,692
అబ్దుల్ ఖాదర్ జమాలి [స్వ] 7,409

పెరంబలూరు, రిజర్వు - (శ్రమజీవి)

పెరంబలూరు అసెంబ్లీ రిజర్వుడు సీటుకు తమిళనాడు శ్రమజీవుల పార్టి అభ్యర్థి పళనిముత్తుగారు ఎన్నికైనారు

పళనిముత్తు (శ్రమ) 19,756
పెరియన్నన్ (స్వ) 17,998
గోవిందన్ (కాం) 17,859
పడివేలు (స్వ) 9,802
ఆర్ మెయ్యన్ (స్వ) 6,809
శివపిళ్ళై (షె కా. ఫె) 5,441
మూకన్ (స్వ) 4 573
జగన్నాథరెడ్డియార్ అబ్దుల్ ఖాదర్ జమాల్, పడివేలు, మెయ్యన్, శివపిళ్ళై, మూకన్‌గార్లు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

తాలిపెరంచా (కమ్యూనిస్టు)

మలబారు జిల్లాలోని తాలిపెరంచా అసెంబ్లీ సీటుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి టి. సి నారాయణన్ నంబియార్ గారు ఎన్నికైనారు

ఓటర్లు 73,888 పోలైనవి 49,852
నారాయణం నంబియార్ (కమ్యూ) 31,988
వి వి దామోదరన్ నంబియార్ (కాం) 13,658
పి. ఎక్. అబూ (స్వ) 3,002
కె. వి జార్జి (స్వ) 1,604
చివరి ఇద్దరి జిపాజిట్లు పోయాయి

తిరుచెంగోడు (రి), శ్రీరంగం అసెంబ్లీ స్థానాలలో గెలుపొందినవారు

మద్రాసు, జనవరి 30 సేలంజిల్లాలోని తిరుచెంగోడు అసెంబ్లీ రిజర్వుడు సీటుకు ఎన్నికైన ఎస్. అర్ముగం గారు, శ్రీరంగం అసెంబ్లీసీటుకు ఎన్నికైన డా॥ జి చిత్రాంబళంగార్లు లోగడ ప్రకటించబడినట్లుగా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా దవి స్వతంత్ర అభ్యర్థి అని తెలియవచ్చింది (కనుక ఎన్నికలలోజువారీ ఫలితాల పట్టికలో కమ్యూనిస్టుల సంఖ్యలో 2 తగ్గించి, స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య లో 2 చేర్చడమైనది-సం)

దరాపురం - స్వతంత్ర

కోయంబత్తూరు జిల్లాలోని యీ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి సేనాపతి గౌండర్ గారు గెలుపొందారు.

ఓటర్లు: 70,408 పోలైనవి: 48,014
సేనాపతిగౌండర్ (స్వ) 17,085
వటరాజగౌండర్ (కాం) 13,683
చుత్తుస్వామిగౌండర్ (స్వ) 7,094
లింగస్వామిగౌండర్ (సో) 4,124
పడివేలు (స్వ) 1,028
పడివేలుగారి డిపాజిట్టు పోయింది.

పెరంబలూరు

నియోజకవర్గం ఓటర్లు 859316
225938
వి. భూపతిరామస్వామి పడయాచి (టి యన్ టి) 94332
ఆర్ కృష్ణస్వామిరెడ్డియార్ (కాం) 65433
అబుల్ ఖాదర్ జమాలి (స్వ) 3637
రాజాచిదంబరం 36518
చెల్లని వోట్లు 15
కడపటి ఇద్దరికి డిపాజిట్ పోయినది.

నెల్లూరులో దొంగతనాలు

ఒక యువతిపై అత్యాచారం

నెల్లూరు, జనవరి 29 నినిమూరుపల్లి తిరిగి వస్తున్న రామమ్మ అను 25 యేండ్ల యువతిని కొందరు బండిలో ఎక్కించి పెన్నవది ఆవలి గట్టుకు తీసుకొనిపోయి, కొప్పుకోసి నంటిపై ఉన్న 500/-ల నగలను దోచికొని పట్టు తెలియవచ్చింది

ఈ సందర్భంలో పోలీసువారు నలుగురిని అరెస్టుచేసి, కేసు దర్యాప్తు చేస్తున్నారు ఈ అత్యాచారానికి గురియైన యీమె ఆత్మకూరు తాలూకాకు చెందినట్లు తెలుస్తున్నది.

రంగనాయకులపేటలో సుబ్రమణ్యంగారియింట్లోను, దాసరి రామయ్యగారి యింట్లోను దొంగలుపడ్డారు సుబ్రమణ్యంగారి యింటి కిటికీక మ్ములు ఊడదీసి లోపలజొరబడి రు వేలరు. ఖరీదుగల నగలను, దాసరి రామయ్యగారి యింట్లో 2500/- లను అపహరించినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఆత్మకూరులో ఒకనిని పోలీసులు అరెస్టు చేశారు

స్వ. వి.

నేపాల్ ప్రభుత్వంతో భారత ప్రతినిధివర్గ సమాలోచనలు

ఖట్మాండు, జనవరి 30: నేపాల్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేనిమిత్తం భారత ప్రభుత్వ ప్రతినిధులు అయిదుగురు సోమవారంనాడు ఇక్కడికి వచ్చారు ఈ ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలపై వారు ఈ రోజున కూడా నేపాల్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించారు.

నేపాల్ ప్రధానమంత్రి శ్రీ ఎమ్ పి కొయిరాలా, మరి అయిదుగురు నేపాల్ మంత్రులు ఇటీవల ఢిల్లీలో భారతప్రభుత్వంతో సంప్రతింపులు జరిపారు వాటికి అనుబంధంగానే ఇప్పటి సంభాషణలు కూడా జరుగుతున్నవని నేపాల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రకటించారు

భారత ప్రభుత్వ ప్రతినిధివర్గంలో విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ హెచ్. ఎక్ హస్కార్, బ్రిగేడియర్ కె ఎం. సింగ్, ఇతరు ఉన్నతి పైన్యాధికారులు ఉన్నారు.

సోమవారం అపరాహ్నం ఇక్కడి రాజభవనంలో భారత ప్రతినిధివర్గం వారితో జరిగిన సంభాషణలలో నేపాల్ ప్రధానమంత్రి శ్రీ ఎమ్. పి. కొయిరాలా, ఆర్థిక శాఖామంత్రి సువర్ణ షంషేర్, రక్షణమంత్రి కెయిజర్ షంషెర్, దేశాంగ శాఖామంత్రి శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, ఉన్నత పైన్యాధికారులు పాల్గొన్నారు ఖట్మాండులోని భారత రాయబారి శ్రీ పి. పి. ఎస్ సింగు కూడా సమావేశంలో పాల్గొన్నారు

తిరుగుబాటుదారుల నాయకుడు

తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ కె. ఐ సింగ్ ఖట్మాండుకు వాయవ్యంగా 20 మైళ్ళలో ఉన్న సువాకత్ ప్రాంతంలో ఉన్నట్లు ఇక్కడి అధికార వర్గాలవారు చెబుతున్నారు. రాజధానిలో ఆయుధాలు పట్టుకొనడానికై ఇంకా సోదాజరుగుతున్నది.

"నేపాల్ మహారాణాలు ఇప్పటి మంత్రివర్గాన్ని వెంటనే అధికారం నుండి తొలగించి, ఇప్పటి పరిస్థితులను ఎదుర్కొనే నిమిత్తం అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పచాలి"అని నేపాలీ జాతీయ కాంగ్రెసు కార్యదర్శి సూచించారు.

తిరుగుబాటును విజయవంతంగా అణచి వేసినందుకుగాను నేపాల్ సైన్యంలో అన్ని తరగతుల ఉద్యోగుల వేతనాలు నాలుగునుండి పది రూపాయల వరకు పెంచుతూ మహారాజు త్రిభువన్ ఈరోజున ఉత్తర్వు జారీచేశారు

వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యం

రాష్ట్రప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ హితవు

న్యూఢిల్లీ, జనవరి 29 పంచవర్ష ప్రణాళికలో ఆహారోత్పత్తి, వ్యవసాయాభివృద్ధి పథకాలు చాలా ముఖ్యమైనవిగనుక, అవి జయప్రదంగా నిర్వహించబడేందుకు రాష్ట్రప్రభుత్వాలు అన్నివిధాలా కృషిచేయాలని ప్లానింగ కమిషన్‌వారు అన్ని రాష్ట్రాలప్రభుత్వాలకు ఒక సర్క్యులరును పంపించారు.

పంచవర్షప్రణాళిక శుద్ధపాఠంలో వ్యవసాయక వస్తూత్పత్తి ప్రమాణాను ఖచ్చితంగా, వాస్తవిక స్థితిగతులను దృష్టిలో నుంచుకొని నిర్ణయిస్తున్నాం ఈ ప్రమాణాలను సాధ్యం అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత అంతా రాష్ట్రప్రభుత్వాలమీద వుంది ముందు ప్రతిరాష్ట్ర ప్రభుత్వమునూ, తమ ప్రాంతాలలో పాంద్రసేద్యం కొనసాగించే నిమిత్తం కొన్ని ప్రాంతాలను నిర్ణయించాని అచ్చట పాంద్ర సేద్యం కొనసాగేటట్లు చూస్తూ, తక్కిన ప్రాంతాల్లో వ్యవసాయం మామూలుగా సాగుతూ వుండేటట్లు చూచుకుంటూ వుండాలి.

జయపూరు కాల్పుల వివరాలు

జయపూరు, జనవరి29 జోద్పూరు మహారాజా గారి మరణమునకై సంతాపమును పల్లెడించుటకై జయపూరు నగరంలో హర్తాళం జరుపవలెననియు దుకాణాలు మూసివేయవలెననియు కొందరు విద్యార్థులు దుకాణదారులను ఒత్తిడి చేశారు పండ్లి దుకాణదార్లు కొందరు అందుకు సమ్మతించలేదు వారి దుకాణాలను లూటీచేశారు. ఇది హిందూ మహమ్మదీయ కలహంగా మారింది. అందువల్ల ఊళ్ళో 144 సెక్షన్ అమలు పరచబడెను ఊరేగింపులు జరుపకూడదని నిషేధించినప్పటికి కొందరు పెద్ద ఊరేగింపు సాగించారు బహిరంగసభ చేయడానికి బయలుదేరారు. ఊరేగింపు సాగకూడదని పోలీసులు అడ్డగిస్తే పోలీసులమీద రాళ్లు రువ్వి దౌర్జన్యం చేశారు 27 పోలీసులుగాయపడ్డారు అందుమీదట పోలీసులు తుపాకులు కాల్చారు. 9 మంది గాయపడ్డారు ముగ్గురు మరణించారు అని రాజస్థాన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

తిరుపతిలో గంజికేంద్రం

దేవస్థానంవారిచే వెయ్యి రూపాల మంజూరు

తిరుపతి, జనవరి 29 తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘంవారు, నిన్న దేవస్థానం కార్యాలయంలో చైర్మన్ వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతనసమావేశమై, బీదప్రజల సౌకర్యనిమిత్తం ఒక గంజి కేంద్రాన్ని యేర్పాటుచేయాలని నిర్ణయిస్తూ యిందుకు వెయ్యి రూపాయలు మంజూరు చేశారు. పురజనుల విజ్ఞప్తి ప్రకారం, వర్షం కోసం, గ్రీకపాలస్వామివారికి సహస్రాభిషేకం చేసేందుకు 750 రూ॥ లు మంజూరు చేశారు తిరుమల దేవాలయంలో నీతిమ్మవారికి బంగారు కవచం చేయించుటకు 40 వేల రూ॥ లు మలయప్పస్వామి వారి సింహాసనానికి బెండి తొడుగు నిమిత్తం 3900 రూ॥ లు శేషవాహన మంటపంలో వాహనాల్ల పరపించేందుకు 7400 రూ॥ లు మంజూరు చేశారు. తిరుమలలో ఉత్తర వాడ వీధిలో 10 యిండ్లను కట్ట 99 వేల రూ॥ లు మంజూరు చేశారు.

సర్వోదయ దినం

మదరాసు, జనవరి 30 ఈవారం సర్వోదయదినం సందర్భంలో తమిళనాడు కాంగ్రెసు యాజమాన్యమున రాజాజీ హాలువద్దు ఉదయం 6-30 నా. 6 వరకు ప్రార్థన జరుపబడింది.

ఆంధ్రనాటకకళాపరిషత్

వార్షికోత్సవము

బందరు, జనవరి 28 ఆంధ్రనాటకకళాపరిషత్తు బందరు శాఖవారి ప్రథమ వార్షికోత్సవము నిన్న మధ్యాహ్నం ఎన

మహారాష్ట్రి కాంగ్రెస్ వాదులపై చర్య

ఐదేళ్లపాటు కమిటీలనుండి బహిష్కరణ

పూనా, జనవరి 29 ఇటీవల జరిగిన ఎన్నికలలో అధికారకాంగ్రెస్ అభ్యర్థులకు పోటీగా నిలచిన 25 మంది కాంగ్రెస్ వాదులను 5 ఏండ్లవరకు కాంగ్రెస్‌నుండి బహిష్కరింప మహారాష్ట్రి కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిశ్చయించింది ఈ తిరుగుబాటు వార్తకు సహాయం చేశారంటున్న యితర కాంగ్రెస్‌వాదుల విషయమై విచారణ జరపాలని సభవారు ఎక్కువ సేపు కార్యదర్శిని కోరారు మహారాష్ట్రంలో స్థానిక సంస్థలలో జరిగే అన్ని ఎన్నికలలోనూ పోటీచేయ సభవారు నిశ్చయించారు. బ్రిటిష్ అప్ స్టేట్, బొంబాయి కాన్సిక్షేప అభ్యర్థులుగా నిలువబోతే వారినుండి దరఖాస్తులు పుచ్చుకోడానికి సభవారు ఒక సంఘాన్ని నియమించారు. బొంబాయి, ఎసెంబ్లీకి క్రొత్తగా ఎన్నిక అయిన సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన నియమ నిబంధనలను తీయారుచేసే విషయమై చర్చ జరిగింది ఈ నిబంధనలు క్రమశిక్షణకు, ప్రజలకు, ఎన్నిక అయిన సభ్యులకు సుగ్రీవ అనుకూల భావం చేర్పడడానికి పాదపభూమి మువుతుందని అంటున్నారు కొహిహా లోయప్రాజెక్టును నిరాలస్యంగా నిర్మించాలని సభలోవున్న వారందరు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు పన్నేర పంచక్రాల్లో పాల్గొనాల్సిన పనుల విషయమై సభవారు చర్చించారు ఆహారం స్వయంసమృద్ధికి పాదపభూమియ్యే స్కీములను ఇది వరకే ఆరంభింపబడినవాటిని కొనసాగించాలని నిశ్చయించారు

సభకు శ్రీ ఎస్ హిరే అధ్యక్షత వహించారు భారతమంత్రి శ్రీ గాడ్గిల్ గారు సభలో పాల్గొన్నారు

సంస్థానాలమీద భారతప్రభుత్వకంట్రోలు

(స్వకీయ విశేషము)

ఢిల్లీ, జనవరి 28: "బి" తరగతి రాష్ట్రాలుగా అనగా భారత ప్రభుత్వ యూనియనులో చేర్చబడిన సంస్థానాల ప్రభుత్వములపై అజమాయిషీ చేయుటకు చట్టము నడిపించుటకు ఇండియా రాజ్యాంగచట్టము ప్రకారముగా ఇండియా ప్రభుత్వానికి అధికారం ఉంది ఈ అధికారమును 10 సంవత్సరాల వరకుగాని అవసరమైతే ఇండియా పార్లమెంటు కానీ సవరించి అంతకు తక్కువకాలం లేదా హెచ్చుకాలం ఇండియా గవర్నమెంటు యీ అజమాయిషీ అధికారాన్ని పరిహరించవచ్చునని రాజ్యాంగచట్టంలో ఉంది ఈ అజమాయిషీ కంట్రోలు అధికారాన్ని ఇండియా ప్రభుత్వం వదులుకోవదలంచుటలేదు

అయా "బి" తరగతి రాష్ట్రాలలో ప్రధాన ప్రభుత్వ కార్యదర్శులుగా వ్యవహరించుటకు ఇండియా గవర్నమెంటు తన ఉద్యోగులను ఆ సంస్థాన ప్రభుత్వాల ప్రయోజనంకోసం ఒప్పగిస్తోంది ఈ విధంగా యీ అధికార్ల ద్వారా అయా శాఖలను అజమాయిషీ చేసి కంట్రోలు చేస్తోంది తన కమిషనర్లను పలహారాదార్లుగా పంపిస్తోంది. ఈ సలహాదార్లు రాష్ట్రమంత్రివర్గ సమావేశాలకు హాజరై తమ సలహాలను యివ్వవచ్చు

మంత్రులు తమ కార్యదర్శులకు పంపించే కాగితాలను ఈ సలహాదార్లు చూడాలి. ఏదైనా అభిప్రాయభేదం వస్తే కేంద్రప్రభుత్వంలో ఉన్నటు వంటి సంస్థాన ప్రభుత్వశాఖా మంత్రికి అదివరకే నిర్ణయించవచ్చు కొత్తరాష్ట్ర మధ్యభారత్, పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాలకూటము, వింధ్య సలహాదారులున్నారు రాజస్థానులో ప్రాంతీయకమిటీ సలహాదారు పదవి ఉన్నాడు

తిరువాన్కూరు, కొచ్చిను సంస్థానంలో కేంద్రప్రభుత్వాధికారి ఒకరు ప్రధాన ప్రభుత్వ కార్యదర్శిగా ఉన్నారు

మైసూరు విషయంలో కేంద్రప్రభుత్వపు అజమాయిషీ ఏమీ లేకుండా [illegible]తం తీసివేయబడెను సలహాదార్లు ఏ సంస్థానములందు ఉన్నారో వారిని తొలగించే అభిప్రాయం కేంద్రప్రభుత్వానికి లేదు హైదరాబాదులో కేంద్ర అధికారపూర్వకంగా నియమింపబడిన ముఖ్య మంత్రిని తీసివేసి అయన స్థానే ఒక సలహాదారును నియమించవలసినదిగా సలహాదారునిర్ణయించవచ్చు సౌరాష్ట్ర మధ్యభారత్, పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాలకూటము, వింధ్య సలహాదారులున్నారు రాజస్థానులో ప్రాంతీయకమిటీ సలహాదారు పదవి ఉన్నాడు

కేరళయూనియన్ మంత్రివర్గం

ఫ్రంట్ నాయకుని ప్రకటన

అలెప్పీ, జనవరి 29 "ఇంక ఈ రాష్ట్రంలో కాంగ్రెసుకు పరిపాలనకు తేలు చెప్పే అవకాశాన్ని ఇవ్వం కాంగ్రెసు పరిపాలనకు కాదు వ్యతిరేక కులమని అధిక సంఖ్యాకులైన ప్రజలు కోటింగు ద్వారా నిరూపించారు" అని కేరళ కమ్యూనిస్టు నాయకుడు టి వి థామస్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

తాయన, మరి ఇద్దరు సహచరులు నిన్న రాత్రి మొదటిసారిగా బహిరంగ సభలకు వచ్చారు అప్పుడు ఏర్పాటుచేయబడ్డ సభలో ఉపన్యాసిస్తూ తాయన ఈ ఉద్ఘాటనచేశారు

నిన్న అలెప్పీ పరిసరాల్లోనూ, జగరంలోనూ వందలకొద్దీ కార్మికులు (ప్రదర్శనలు జరిపి, కమ్యూనిస్టు పార్టీ మీద విద్వేషం తొలగించాలని, కైళ్ళలో ఉన్న నాయకులను విడుదల చేయాలని కోరారు.

ఒరిస్సా శాసన సభ

నూతన రాజధానిలో ప్రథమ సమావేశానికి ఏర్పాట్లు

కటక్, జనవరి 28 ఒరిస్సా శాసన సభలోని మొత్తం 140 స్థానాలలో, యిక ఖాళీకాలు తెలియవలసిన దానిదాదాపు 80 మాత్రమే శాసనసభ ప్రథమ సమావేశాన్ని నూర్పిసెల మొదటివారంలో, నూర్పి రాజధాని యైన భువనేశ్వర్‌లో జరుపుటకు యిప్పటి నుంచే సన్నాహాలు జరుగుతున్నవి

